అమలప్రకాశప్రకరణం తృతీయోధ్యాయః.

Dr K Dayanandaswamy eBooks

సదానంద యోగి శతకము.

గీ॥ రూపముల కెల్ల రూపమై రూపు గాక । వెలుగులకు నెల్ల వెలుగునై వెలుగు గాక ।
చెలగి యనుభవ వేద్యమై చిద్ఘనంబు । నవ్యతరభోగి శ్రీ సదానంద యోగీ॥

గీ॥ లోను జూడంగ జూడంగ లోను గాదు । బయలు జూడంగ జూడంగ బట్టుబడదు ।
బైలు లోపల పూర్ణమై బరగు బ్రహ్మ । నవ్యతరభోగి శ్రీ సదానంద యోగీ॥

గీ॥ సకలవిధనిష్టులును గాదు శక్తి గాదు । జీవుడును గాదు పరమునై చెలగు బ్రహ్మ ।
మమృతానందకరమైన యనుభవంబు । నవ్యతరభోగి శ్రీ సదానంద యోగీ॥

గీ॥ అతిరహస్యంబు బట్టబయలనగ వినియు । తెలియజాలరదేమకో తేటపడగ ।
మాయబలమైన వారెల్ల మనుగుదోయి । నవ్యతరభోగి శ్రీ సదానంద యోగీ॥

గీ॥ ఒక్కటను లేదు మరి వెయ్యి లెక్క లేదు । వొంటు రెంటును లేక దా నిండియుండు ।
నట్టి తత్త్వంబు దెలిసిన నతడె యోగి । నవ్యతరభోగి శ్రీ సదానంద యోగీ॥

గీ॥ ఎచట నే వంక జూచిన నచట నెల్ల । తొడరి చిన్మయలింగమై తోచవలదె ।
యదిగదా యోగసిద్ధికి నాలయంబు । నవ్యతరభోగి శ్రీ సదానంద యోగీ॥

* కందార్థము. *

౩౮ * పలుకున బలుకగ రాకను * తలపోయు మనమునకు దగులక యొప్పుచు * ముఖపృచ్ఛసంధి లేకను * కలిగున్నది బట్టబయలు * గదరా మాయన్నా * యిదిగో చూడు * కదలాడోయన్నా * పలుకన్నా బలుకాక తలపన్న దెసగాక * చలియుండ వానాలనల మాకనిలచుండు * గదరా మాయన్నా * యిదిగో చూడు కదలాడోయన్నా॥

కం॥ మనసుకు వాక్కుకు దెలియని * ఘనవస్తు ప్రబయలటంచు * గనియూరెంటిన్
నినునను విశ్వముగాగని * వినుమూలము లేని విపిటి * విడరా శిష్యా॥

Dr K Dayanandaswamy eBooks

* భద్రాద్రి రామ శతకము. *

౧ సీ॥ అవనిలో నీరులో నగ్ని హోత్రంబులో । మారుతములో నువ్యోమంబులోను ।
సురలలో నరులలో గిరులలో చరులలో । తరులలో మారులలో కరులలోను ।
వ్రాళ్లలో గూళ్లలో రాళ్లలో రోళ్లలో । లేళ్లలో కోళ్లలో తేళ్లలోను ।
గొడ్లలో గుడ్లలో బుడ్లలో వడ్లలో । చీమలో దోమలో పాములోను ।

గీ॥ యచలమైయుండు కాలత్రయంబులందు । బాధితము లేక కేవల బ్రహ్మముండు।
రమ్యగుణధామభద్రాద్రి రామపరశు । రామనరసింహ్మదాససంరక్షితాంహ్వ॥

* భావార్థము. *

౨ * పృథివి జలము అగ్ని వాయువు ఆకాశములోను సురలు నరులుగిరులుచరులు తరులు మారులు లోను ఊళ్లు గూళ్లు రాళ్లు రోళ్లు లేళ్లు కోళ్లు తేళ్లలోను గొడ్లుగుడ్లు బుడ్లు వడ్లు చీమలు దోమలు పాములలోను సకల చరాచర జంతు జాలములయందున్న ను చలించక త్రికాలములయందును ఉపాధులను జెందక అచల పరిపూర్ణమైయున్నది. కేవలాత్మయనబడును.

౩ సీ॥ సృష్టికిపూర్వంబు సృష్టికిపరమందు । సృష్టియున్న ప్పుడు సృజన లేక ।
సకలదేశంబుల సకలలోకంబుల । సకలవస్తువులచంచలము లేక ।
ప్రాగ్దక్షిణంబులపశ్చిమోత్తరముల । నాలుగుమూలలమీదనడుమక్రింద ।
అచలమై సత్యమై యాద్యంతశూన్యమై । పరిపూర్ణమై బట్టబయలుగాను ।

గీ॥ యేకమైయుండు యేబాధ లేకయుండు । నట్టివస్తువ కేవలాత్మనగబడును ।
రమ్యగుణధామభద్రాద్రి రామపరశు । రామనరసింహ్మదాససంరక్షితాంహ్వ

* భావార్థము. *

౩౨ * సృష్టికి ముందు వెనక యిప్పుడు యెప్పుడు పుట్టక గిట్టక సకల దేశములందు సకలకాలాలయందు సకలవస్తువులందు చలనములేక తూర్పు దక్షిణ పశ్చిమోత్తర ముల నాలుగుదిక్కులు మూలలు మీద నడుమ క్రింద అంతట అచలమై ఆదిమధ్యాం

Dr K Dayanandaswamy eBooks

శక్తి ప్రధానమైనట్టి శబ్దగుణాత్మకం కంటె నానేక సద్వస్త్వాంత ప్రకాశిక.

తత్సూక్ష్మమై పరిపూర్ణమై బట్టబయలుగానున్న వస్తువే కేవలాత్మయని చెప్పబడును.

సీ॥ వసుధలో నణగదు వార్ధిలో మునగదు । గాఢాగ్ని చేతదగ్ధంబుగాదు ।
గాలికిగూలదు కరములజిక్కదు । పాషాణములనైన నగలిపోదు ।
వానకుదడువదు వడిగండ్లకోర్వదు । యస్త్రశస్త్రంబులహతముగాదు ।
మొండెను మొండెము ముండ్లనిడను రాదు । ఘనపాశములనైన గట్టబడదు ।
గీ॥ చలికివణకదు భయములకులికిపడదు । యచలమైయుండు పరిపూర్ణమనుల చరిత ।
రమ్యగుణధాము భద్రాద్రి రామచరణ । రామనరసింహదాససంరక్షితాంశ్వ॥

* భా వా ర్థ ము. *

గీ॥ * పరిపూర్ణము భూమిలో నణగదు నీళ్లలో మునగదు అగ్నిచే కాలదు గాలికిగూలదు చేతులకు చిక్కదు రాళ్లచే నగలదు వానకు దడువదు వడిగండ్ల చే నొవ్వదు అస్త్రశస్త్రములచే హతముగాదు మొండెము మొండెము నిడకురాదు పాశములచే కట్టబడదు చలికి వణకదు భయముల కులికిపడదని యెరుగవలెను

* త త్త్వ ము *

ప ల్ల వి

యేమనియనరాని తత్త్వమిది । గురుతత్త్వమెరుకను । మోహగరానిది యెరుకగానిదది॥

అనుపల్లవి

భూమి పృథ్వి జలవహ్ని వాయువ్యోమ మహిమిక వలదు జగత్తిది ప్రవు । లేమి యూ
మాయలనుదగులక । భూమియచలమనంతమైనది ॥యే॥1॥

చరణములు

సచ్చిదానందమనరానిదది । దుఃఖమును విధ్వసు । జడము గాన్పడు నిలుచుకోనిదది
మెచ్చుకోలుగాక సంతత మెడతెగక చూపులకుముందర నచ్చపడగ నవ్వి
చూచుటకలవిగానిది యనహామైనది ॥యే॥ ॥2॥

Dr K Dayanandaswamy eBooks

శబ్దశబ్దార్థములమీరినదీ। నిశ్శబ్దమనినను । శబ్దమూనది దానికావలి దీ। శబ్దనిః
శ్శబ్దములనంటక సహజమైశూన్యంబుగానది । శబ్ద నిశ్శబ్దములనే యూచర
లేనిది స్వచ్ఛమైనది ॥యే॥ ॥౩॥

పుట్టుచావులు రెండు లేనదదీ । జ్ఞానకర్మాలను । పుట్టు లేనిది మొట్ట మొదటిదదీ ।
మెట్టకేలికివచ్చి యీజగమట్టెకనుబడి యుండిపోయినపుట్టువిధుపులు లేకనంతట
బట్టబయలై యుట్టిపడునది ॥యే॥ ॥౪॥

త్రిపుటిద్వైతములు రెండుగానిదదీ । అదియే మొనేనను । కపటములుగక కాన
రానిదదీ। ఉపముచేయూహించి తెలియుట కూహకెంతయు లోనుగానిది । అపరి
మితసంకల్పపురుషుం డణగిపోయినబైటబయలది ॥యే॥ ॥౫॥

నేను మేనను లేనియూసూయా। మనసునైన మేనికిలోన వెలిగల తననుగనిమాయా
లేనె లేననియొగిపోయిన లేమికలుములు లేకయున్నది । నేను మేనని యెన్నడనినది।
నిశ్చయము సంశయము లేనిది ॥యే॥ ॥౬॥

యోగిభోగియనంగ రానిదదీ । యోగభోగములని । యోగ సంయోగములు లేని
దదీ । బాగుగానిగమాగమాదులు ప్రస్తుతించుటకలవిగానిది । భాగవత కృష్ణాభి
దాన బ్రాహ్మణత్వము జెందియున్నది ॥యే॥ ॥౭॥

మూలకొందుకుగాకయున్నదదీ । గురుతెరుగ మేనను జాలిమాలిక జాలిమాన్పి
నదీ । చాలగాభక్తిగలనృతతిని నంతరించుట కెంతమాత్రము। పాలుమాలికె
నొందనిది యేపాల్పబడనిది పాపలేనిది ॥యే॥ ॥౮॥

* తత్త్వము *

పల్లవి.

అదేకదా వైకుంఠం । మన । కదేకదా కైలాసం॥

అనుపల్లవి

అదేకదా గురుపదపంకజములు హృదయకమలమందుంచినవారికి ॥అ॥ ॥౧॥

చరణములు

నయనములకుపై నానెమ్ము దెలిశితె । బయలులోను నిబిడీయమైయున్నది ॥అ॥ ॥౨॥

దేశికులను పరిహాసము శాయక । వాసనత్రయమును వదలినవారికి ॥అ॥ ॥3॥
దూషణ జేసినదోషములేకను । యీషణత్రయమును విడచినవారికి ॥అ॥ ॥4॥
నిరతముద్వాదశాంతమదినుంచియు । అరిషడ్వర్గములణచినవారికి॥అ॥ ॥5॥
స్థిరచిత్తంబున శ్రీ తిరువెంగళ । గురునిమహిమగురు తెరిగినవారికి ॥అ॥ ॥6॥

—•—

శ్రీ శి వ రా మ దీ క్షి తీ య మ ను బృ హ ద్వాసి ష్ఠ ం

* అ చ ల బో ధ శి ద్ధా ం త ం *

(ఉ ప దే శ ప్ర క ర ణ ము)

భ గ వ ద్గీ త.

శ్లో॥ సర్వధర్మాన్ పరిత్యజ్య । మామేకంశరణంవ్రజ ।
అహంత్వాసర్వపాపేభ్యో । మోక్షయిష్యామిమాశుచా॥

టీక॥ హే మనుష్యుడా? సర్వధర్మాన్- సమస్తమైన ధర్మాధర్మాలు గల యొరుకఅనే అహంకారాన్ని సమూలంగా-ఆచార్య కటాక్షంచాత పరిత్యజ్య పరిత్యాగం చెయ్యిమా మామేకం- వొక్క అహంకారములేని నన్నుగురు మూలంగా శరణంవ్రజ- నాకంటే అన్యులులేరని నమ్మక నమ్మటమే శరణు సుమా అహం- అహంకారములేని నేను త్వా- చిద్రూపమైన నిన్ను సర్వ పాపేభ్య-అహంకారమనే సమస్త పాపములనుండి మోక్షయిష్యామి- విడిపి స్తాను మాశుచా- లేకపోచానని దుఃఖపడకుమా

యొరుక।నాకేయొరుక।నేనుయొరుగుదును।నేనుయొరుగను।అనిపుట్టాదిగనుక। అహంకారమేజ్ఞానం।అహంకారమేఅజ్ఞానం। అహంకారంతోటి సర్వంపాయ। గనుక । నమస్కారంచేశేవారులేరు । నమస్కారం లేదు । అద్వైతవశిద్ధాంతం। శైవశిద్ధాంతంయీలాగే।శాక్తేయంయీలాగే। వైదికంయీలాగుకాదు। చర మార్ధంతోకూడ। తిరుమంత్రిద్వయం వడిశె। అహంకారంతోటి అన్నిపాయ జ్ఞాన భక్తి వైరాగ్యాలకుమూలంలేదు।

* స్వరూప లక్షణము. *

చెప్పింది యేదో। వినంది యేదో। చూడంది యేదో। । యెరుకమరుపులు లేంది యేదో। నేననే అహంకారం లేంది యేదో। నీవుఅనే యెరుక లేంది యేదో। దేహం వున్నదో లేదో అని సంశయం లేంది యేదో। సమస్తమైన వ్యవహారాలు లేంది యేదో। స్త్రీపురుష రూపం కాంది యేదో। నపుంసకం కాంది యేదో। పుట్టుక చావు యెరుగంది యేదో। ప్రకృతిఅనే శబ్దం లేంది యేదో। వర్ణాశ్రమాలను యెరుగంది యేదో। ధర్మాధర్మాలను యెరుగంది యేదో। పుణ్య పాపాల వర్తమానం యెరుగంది యేదో। కర్మజ్ఞానం లేంది యేదో। సార్వకాలం జీవభావం జగద్భావం యెరుకగాంది యేదో। వాసన లేంది యేదో। శ్రవణ మనన నిదిధ్యాసలను యెరుగంది యేదో। జాగ్రత్స్వప్నసుషుప్తి తుర్యావస్థలు వున్నవని యెరుగంది యేదో। ఆకలి దప్పి లేంది యేదో। కార్య కారణాలను యెరుగంది యేదో। సగుణ నిర్గుణాలు కాంది యేదో। బంధమోక్షాలు లేంది యేదో। నేను గాంది యేదో। నేను నీవుఅనే జ్ఞాన రహితమైంది యేదో। ఆకాశాది భూతాలను యెరుగంది యేదో। విషయా విషయాలు లేంది యేదో। సాధన రహితమైంది యేదో। సర్వద్వంద్వ రహితమైంది యేదో। నేను రహితమైంది యేదో। జడాలను యెరుగంది యేదో। లోకాంతరాపేక్ష రహితమైంది యేదో। సదసత్తులు గాంది యేదో। సుఖదుఃఖాలు లేంది యేదో। జ్ఞాన భక్తి వైరాగ్యాలు లేంది యేదో। యేమీ లేదని యెరుగంది యేదో। గురుశిష్య భావన రహితమైంది యేదో। తల్లి। తండ్రి। లోకాలు దేవతలు వేదాలు। శాస్త్రాలు। పురాణాలు। సూత్రాలు। ఇతిహాసాలు। దొరలు। దొంగలు। బ్రహ్మహత్యాది పాతకాలు బ్రాహ్మలు। మాదిగెలు। వ్యాసాది మహా ఋషులు। సంధ్యావందనాది నిత్యకర్మాలు। లేంది యేదో। అది తానుఅని యెరుక లేంది స్వరూపం। అటువంటిదాన్ని। భగవానులు మొదలైన వారు। యెరుగరు। అటువంటివారు। సార్వకాలం అయ్యేవున్నారు। యెవ్వరు ఇప్పటికి అటువంటి స్వరూపం కాలేరు। అటువంటివారు సార్వకాలం అయ్యేవున్నారు। స్వతఃసిద్ధమైంది గనుక। సార్వకాలం కల్పనారహితమైవున్నదానియందు। కల్పనవున్నట్టు లేనట్టు వుండె। మాయ చేత కల్పనలో బడ్డట్టు అవుతు వుంచుంది।

Dr K Dayanandaswamy eBooks

* అసాంప్రదాయలక్షణము *


గురుసాంప్రదాయం। వున్నది వున్నట్టు తెలుపక। శ్రవణాదులయందు। ప్రవేశింపజేసితె। శాస్త్రాలనే బొందల్లోత్రోసి। భ్రాంతివిస్తరిస్తు। యిదిఅవును।యిది కాదు। అంతాఅదే। అదేఅంతా। నేనేఅంతా। అంతానేనే। అనేది అహంకారమనే। యొరుకచేత। అదివున్నంతశేపు। యీలాగుఅనుకొని। అది లేకపోతే। దానితోటే। అంతాలేకపోచూ। మళ్లా। అదివున్నట్టువుంటే। భ్రాంతిపోక। దరి దొరకక। కాలంగడిపెనా। జన్మమరణ ప్రవాహభ్రాంతి వున్నట్టువుంచుండవ। సార్వకాలం। యేకప్రకారంగా వున్నదానికి। భ్రాంతి వున్నదోలేదో। నిర్ణయంచేసెనా। అందరివంటి భ్రాంతుడె। అహంకారం తద్దైక్యమై వున్నట్టు వుంచుంది।

* సాంప్రదాయలక్షణము *

యిందుకొరకు।శీఘ్రంగా వున్నది వున్నట్టు। తెలిపేవారినికనుక్కొని।శీఘ్రంగా వున్నదివున్నట్టు తాత్పర్యమాయనా। శత్రుక్షయమైనట్టు। అప్పుతరువాత।సుఖ దుఃఖరహితమై। ఆదిమధ్యాంత రహితమై వుంచారు। రాకడాలేదు। పోకడా లేదు। స్వరూపస్థితికంటే। మరివొకటి అధికంవున్నదని। అహంకారంవున్నదో లేదో। వున్నదిఅని। యెరిగితే జ్ఞాని। యెరగనంటే అజ్ఞాని। వున్నదో లేదో। అంటే సంశయం। యేమీలేదుఅంటే। బాధ్యము। సార్వకాలం। మూలంలేని పరాప్రకృతి స్వరూపమే।

* ఇతి * శ్రీమద్గురు శివరామదీక్షితప్రభావే వేదాంతవిచారణే *

(పూర్వభాగే ఉపదేశప్రకరణన్నామ అష్టమోధ్యాయః)



Dr K Dayanandaswamy eBooks

* నా మ ర హి తా చ ల ప రి పూ ర్ణ సు ధా క ర ము *

సీ సా ర్థ ము.

అంతర్బహిశ్చతత్సర్వంబుయంచును। మంత్రపుష్పములో సుమతియుబల్కె।
బడ్డదియ దెసున్మిమ్మభావంబునకుజిక్క। బోదదివెత్తియుబొందదెపుడు।
నిర్లేపనిర్ణిద్రనిష్కళానిర్ద్వయ। మనదగునిగమాదులందు నెపుడు।
మరిసూదిమొనమోపమాత్రసంధియులేక। నంతాటనిండియుండురా।
నీవేనున్న। నెంతయుబల్కకుండురా। కంతుజనకత్రిపు। రాంతకాజులకీసు।
మున్నైనదెలియబడక। వింతలులేకతాను। నంతటనిండియుండురా॥
నీవేమున్న। నెంతయుబల్కకుండురా॥

* శ్రు తి వా క్య ము లు *

శ్రుతి॥ యతోవాచోనివర్తంతే। అప్రాప్యమనసాసహ॥
శ్రుతి॥ అంతర్బహిశ్చతత్సర్వం। వ్యాప్యనారాయణస్థితః।
శ్రుతి॥ అంతఃపూర్ణోబహిఃపూర్ణః। పూర్ణకుంభ ఇవాంభసి।
అంతఃశూన్యోబహిఃశూన్యః। శూన్యకుంభ ఇవాంభసి॥
శ్రుతి॥ పూర్ణమదఃపూర్ణమిదం। పూర్ణాత్పూర్ణముదీరితం।
పూర్ణస్యపూర్ణమాదాయ।పూర్ణమేవావశిష్యతే॥
శ్రుతి॥ నారాయణాత్పరంవస్తు। తస్మిన్ నాహంకదాచన।
గుణాత్రయోనవిద్యంతే।వికారరహితంసదా॥
శ్రుతి॥ నిర్గుణోనిష్క్రియోనిత్యో। నిర్వికారోనిరంజనః।
నిరాకాంక్షోనిరాధారో। నిత్యముక్తస్సునిర్మలః॥
శ్రుతి॥ సర్వానుభవనిర్ముక్త। స్సర్వధ్యానవివర్జితః।
ఆత్మానాత్మవివేకాది। భేదాభేదవివర్జితః॥
శ్రుతి॥ శుద్ధాశుద్ధత్వహీనోయో। నాదోనజ్యోతిరేవసః।
అఖండైకరసోవాహం। మానందోస్మీతివర్జితః।

Dr K Dayanandaswamy eBooks

శృతి॥ దృశ్యదర్శననిర్ముక్తః కేవలామలరూపవాన్ ।
అపరిచ్ఛిన్నరూపాత్మా । అణుస్థూలాదివర్జితః।
శృతి॥ అప్రమాణమనిర్దేశ్య । మప్రమేయమతీంద్రియం ।
నిర్లేపకం నిరాపాయం । కూటస్థమచలంధృవం॥
శృతి॥ నామరూపవిహీనాత్మ । పరసంవిత్సుఖాత్మకః ।
సాక్ష్యసాక్షివిహీనాత్మ । కించిత్కించనకించన ॥
శృతి॥ ముక్తాముక్తస్వరూపాత్మా । ముక్తాముక్తవివర్జితః ।
ద్వైతాద్వైతస్వరూపాత్మా । ద్వైతాద్వైతవివర్జితః॥
శృతి॥ దక్షిణతశ్చోత్తరేణ । అధశ్చోర్ధ్వంచప్రసృతం ।
బ్రహ్మైవేదంవిశ్వమిదం । వరిష్ఠం । తదేవనిష్కళంబ్రహ్మ॥

* యజుర్వేదోపనిషత్తు *

శృతి॥ దిశశ్చ నారాయణః । విదిశశ్చ నారాయణః । ఊర్ధ్వంచ నారాయణః ।
అధశ్చ నారాయణః। అంతర్బహిశ్చనారాయణః। నారాయణఏవేదంగ్ంసర్వం ।
యద్భూతంయచ్చభవ్యం । నిష్కళంకో।నిరంజనో।నిర్వికల్పో।నిరాఖ్యాతశ్శుద్ధో
దేవఏకోనారాయణః । నద్వితీయోస్తి కశ్చిత్ యఏవంవేద । సవిష్ణురేవభవతి ।
సవిష్ణురేవభవతి । ఏతద్యజుర్వేదశిరోధీయతే॥

* సంధ్యావందనము *

శృతి॥ పూర్వేవసంతి యేదేవా తద్దేవేభ్యోనమోనమః ।
పశ్చిమేవసంతి యేదేవా తద్దేవేభ్యోనమోనమః ।
వుత్తరేవసంతి యేదేవా తద్దేవేభ్యోనమోనమః ।
దక్షిణేవసంతి యేదేవా తద్దేవేభ్యోనమోనమః ।
పూర్ధ్వేవసంతి యేదేవా తద్దేవేభ్యోనమోనమః ।
అధరేవసంతి యేదేవా తద్దేవేభ్యోనమోనమః ।
అవాంతరేవసంతి యేదేవా తద్దేవేభ్యోనమోనమః।
శృతి॥ వికారరహితేచయీశ్వరః ।

Dr K Dayanandaswamy eBooks

శ్రుతి॥ యత్ర నాన్యత్పశ్యతి । నాన్యచ్ఛృణోతి । నాన్యద్విజానాతి । స భూమా॥
శ్రుతి॥ అనణ్వస్థూలమహ్రస్వ । మదీర్ఘమజమవ్యయం।
అరూపగుణవర్ణాఖ్యం । తద్బ్రహ్మేత్యవధారయేత్॥

శ్లో॥ ఆత్మాతీతం కేవలాత్మా । దేహో నాస్తి కదాచన ।
అస్తి నాస్తీతి కో వేద । నిర్గుణో నాస్తి సర్వదా॥

శ్లో॥ క్షేత్ర క్షేత్రజ్ఞయోరన్యం । నామరూపవివర్జితం ।
సదా త్రిపుటిరహితం । సర్వద్వంద్వవివర్జితం॥

శ్లో॥ సర్వశూన్యం మహారూపం । జన్మశూన్యాస్స్వభావతః ।
జన్మభావేన మృత్యుశ్చ । పరిపూర్ణాస్స్వభావతః॥

శ్లో॥ నైనం ఛిన్దన్తి శస్త్రాణి । నైనం దహతి పావకః ।
న చైనం క్లేదయంత్యాపో । న శోషయతి మారుతః॥

శ్లో॥ అచ్ఛేద్యోఽయమదాహ్యోఽయ । మక్లేద్యోశోష్య ఏవ చ।
నిత్యస్సర్వగతస్థాణు । రచలోయం సనాతనః॥

* బ్రహ్మైక్య బోధ *

ద్విపద.

సకలదేశములందు సకలకాలముల * సకలవస్తువులందు చలనము లేక।
యేకముగ యుండును యేమన రాక * ప్రాగ్దక్షిణంబుల పశ్చిమోత్తరముల।
నాల్గుమూలల మీద నడుమను క్రింద । కాలత్రయంబుల కదలక నిండి।
సచరాచరంబుల జాడను గాను * అచలమై సత్యమై అమలమై యున్న।
ఈవృత్త బట్టబైలు యేమి లేదనుచు * భావింపవలయును భ్రాంతియు లేక।

గీ॥ నీకు ముందు వెనుక నిరుపార్శ్వములయందు । జాలు మూలలాది సర్వదిశల ।
దాపుదవ్వులయందు లోపల వెలుపల । క్రింద మీద గలదు కేవలాత్మ॥

* శ్రీ శి వ రా మ దీ క్షి తు ల వా రి అ చ ల బో ధ *

* త త్త్వ ము. *

ప ల్ల వి.

ఏమి జెప్పుదుపరమగోప్యము। యెందుదోచకయున్నదీ॥

అ ను ప ల్ల వి

ఏమిగాకను-యేమి లేకను। యే మొ యేమన రానిదీ॥

చ ర ణ ము.

నామ[illegible]ము లేనిది అది నాశనొన్నడు గానిదీ। సామ వేదాతీతమైనది [illegible]
భేదమ[illegible]దీ॥౧॥ వున్న దున్నట్లున్న వారికి వున్న దేతానైనదీ। [illegible]న్న దేమో[illegible]
అది [illegible]హాలు లేనిదీ ॥౨॥ ద్వాదశీతో గూడిపాయకతగులుపడితా[illegible]
యాది[illegible]మరుపు లేనిది యెంతచిత్రంబైనదీ ॥౩॥ చూపు లేనిది చూపు[illegible]
సుఖ[illegible]ము లేనిదీ। చూపుచూడక చూచువారికిసులభమైతానున్న[illegible]
ఎంత[illegible]కర్లభంబది యెంతకఠినంబైనదీ। సంతతము ధ్యానించువారికి[illegible]
సిద్ధ[illegible]నదీ ॥౪॥ సర్వస న్వాంతరముతానై సర్వకల్పన లేనిదీ। సర్వపావనమైన[illegible]
సద[illegible]తానున్నదీ ॥౫॥ ఖండఖండను గానిది అది కర్మ మార్గము[illegible]
అం[illegible]కనుండిఅంతట నిండితానైయున్నదీ ॥౬॥ సోహంభావము [illegible]
న[illegible]చెప్పగరానిదీ। సాహసంబునగురునికృపగల సాధుసమరసమైన[illegible]
పు[illegible]ను పూర్వ పరముల పుణ్యపాపము లేనిదీ। బట్టబైట నెరన్నది[illegible]
[illegible]గానిదీ ॥౭॥ హరిహరాదులకంద రానిది అండపిండము లేనిదీ। [illegible]
[illegible]క లేకనె యెదుట నేతానున్నదీ ॥౧౦॥ పగలు రేయునుగానిది[illegible]
పట్టము[illegible]దీ। అగణితంబైసకలదేశము లందుతానేయున్నదీ ॥౧౧॥ [illegible]
లమువి[illegible]ది నిండివెలి[illegible]చేరిం చుదుర్మద కండ్లకి[illegible]
కున్నదీ [illegible]సర్వ కాలవ[illegible]లేక నేయున్నదీ.

Dr K Dayanandaswamy eBooks

నేనునేనని గురువులకుగురువైనదీ ॥౧౩॥ ఎరుకయెన్నడులేకయితర[illegible] లేకనె యున్నదీ। రాకపోకడలేనిది అది రాజమార్గంబైనదీ ॥౧౪॥ [illegible]లు కొనలును లేకఅంతట మొనశిమొన తెగకున్నదీ। బయలులేక నెకడల[illegible] గమ్యంబైనదీ ॥౧౫॥ ఎప్పటికితా నొక్కటియై గొప్పకొంచెము గా[illegible] డప్పుడుమెప్పుడనకను ముప్పులేకనె యున్నదీ ॥౧౬॥ ఉన్నదన్నది [illegible]దనె వుపమశూన్యంబైనదీ। చెప్పవిూరగ తెలివిగానిది చలనమెన్నడు[illegible] ॥౧౭॥ ఆరుమతములుగానిది అది అప్రమేయంబైనదీ। దూరశ్రవణము [illegible]దృష్టికి దూరమైతానున్నదీ ॥౧౮॥ దేశమన్నది లేనిది వుప దేశమన్నదిగా[illegible] దేశదేశ ములందు తనకొక దేశమనిగురిలేనిదీ॥౧౯॥ కంటిలోపలమెరుక[illegible] కాదు కాదనరానిదీ। వెంటవెంటనె దంటబాయక తంటలేకనె యున్న[illegible]౦॥ ఊర కున్నదిమొందుదోచక వుండిలేనిదిగానిదీ। కోరికెన్నడులేకఅది [illegible]మైతా నున్నదీ ॥౨౧॥ ఎరుకలేనిది మరుపులేనిది హేతువెన్నడులేనిదీ [illegible]మెత్తన లేక కార్యాకారణముగతమైనదీ ॥౨౨॥ ఘాతశత్రులచాతబొంద[illegible]లేములు లేనిదీ। భూతపంచక శూన్యమైనది పురుష రూపముగానిదీ ॥[illegible]డంతే అప్పుడున్నది చప్పుడన్నది లేనిదీ। తప్పుతాకులు బలుకు హీన[illegible]లకుఅది లేనిదీ ॥౨౪॥ అంతరంతరమేమిలేక నిరంతరముతానైనదీ। వింత[illegible]లేకఅది [illegible]ంతశూన్యంబైనదీ ॥౨౫॥ ఇందుఅందును మొందుజూచిన అందెతానైయు [illegible]దీ। సందులేకను మొందుజోకను అందిపొందికలేనిదీ ॥౨౬॥ [illegible] [illegible]తి ఆరుమూర్తు లాశలులేనిదీ। భద్రమై అతి గోప్యమైనది [illegible]ం [illegible]నదీ ॥౨౭॥ వేదశాస్త్రపురాణములకభేద్యమెన్నడుగానిదీ। [illegible]ము [illegible]మూర్ఖుల వశముగాక నెయున్నదీ ॥౨౮॥ చిక్కులేక సనా[illegible]చితి [illegible]డులేనిదీ। దృక్కుదృశ్యవివేకులకు అదిదూరమైతానున్న[illegible]నిద్ర [illegible]రములేనిది అది నీవునేననరానిదీ। యెదురుబడి వాదించెవా[illegible]న్నటికి లేనిదీ ॥౩౦॥ పట్టువిడుపులులేనిది అది పరమరహితంబైన[illegible]మీరిన [illegible]రి కెయ్యెడ గురుతులేకనెయున్నదీ ॥౩౧॥ శూన్యమెన్నడుగా[illegible]శుద్ధమై [illegible]న్నదీ। మాన[illegible]శరణుల మార్గమైతానున్నదీ॥౩౨॥ తను [illegible]లేనిది [illegible]రానిదీ। తనకుతానినిరా[illegible]బై తాను

Dr K Dayanandaswamy eBooks

తానై యున్నదీ ॥33॥ కార్యమేమియు లేక సర్వము కల్పితంబడిగానిదీ। ఆర్యులము మేము నేటివారి కసాధ్యమైతానున్నదీ ॥3౪॥ అంగత్రివిధము గానిది అది సంగరహితంబైనదీ।లింగషడ్విధభావలీలల లీనమొన్నడు గానిదీ ॥3౫॥ భావలింగముగానిది నిర్భావమెన్నడు లేనిదీ। సావయవము నిరవయవముగా కనుస్వగతభేదము లేనిదీ ॥3౬॥ యుగయుగంబుల కందరానిది యుక్తి యుక్తముగానిదీ। త్రిగుణరహితంబగుచు అంతట త్రిపుటిభంగంబైనదీ ॥3౭॥ నిరాకారాకారము లకది నిలయమనరాకున్నదీ। నిరాధారాధారములకు అది నిరాధారంబైయున్నదీ ॥3౮॥ సృష్టి కల్పన లేనిది అది సూక్ష్మరూపము గానిదీ। వ్యష్టిసమష్టికనంతరంబై వేదవాదము లేనిదీ ॥3౯॥ వాచగోచరమైనది అది తోచితోచక యున్నదీ। ఉచ్చనీచము లేనినిజగురు సూచనకులోనైనదీ ॥౪౦॥ అచలమన్నది లేనిది అది అహం బ్రహ్మముగానిదీ। సచలమై చెడిపొయ్యె వారికి చాలదూరంబైనదీ ॥౪౧॥ కామరహితము నేమరహితము ప్రేమరహితంబైనదీ। మామతమెదొడ్డదనియే మానవులకది లేనిదీ ॥౪౨॥ ఒకటిపున్నదనేది లేనిది వకటనొక్కటిగానిదీ। తగనరుంధతి తాననే సాంప్రదాయకులకది లేనిదీ ॥౪3॥ కాకకావలెనన్న సూచన కలదు లేదనరానిదీ లోకవాసనవిడువనేరని లోకులకు అది లేనిదీ ॥౪౪॥ అక్షరాక్షరతీతమైనది ఆత్మభావన లేనిదీ। లక్ష్యశూన్యంబైనవారికి లక్షణంబైయున్నదీ ॥౪౫॥ నిత్యమైనది నిరుపమైనది నిర్వికారంబైనదీ। సత్యసత్యము రెండుగానిది స్వల్పమతులకు లేనిదీ ౪౬॥ ముట్టరానిది పట్టరానిది మూలమన్నడు లేనిదీ।బట్టబయటనెపున్నది అది ప్రాప్తమెవరికిగానిదీ ॥౪౭॥ ఉన్నదన్నది లేనిది అది ఊహాపోహాలు లేనిదీ। కన్నవారికి లేకయున్నది కానబడితానున్నదీ ॥ ౪౮॥ తోడులేనిది నీడలేనిది తోడునీడనెపున్నదీ। జాడదెలియని వారికినిఅది యేడజూచిన లేనిదీ ॥౪౯॥ బోధసాధనలేనిది అది బోధరహితంబైనదీ। సాధు బోధలగోష్ఠి కందక స్వార్థకంబైయున్నదీ ॥౫౦॥ ఇష్టమన్నది లేనిది అది శిష్టమెన్నడుగానిదీ। అష్టమూర్తులకీవలావల అంతమైతానున్నదీ ॥౫౧॥ ఊరులేనిది పేరులేనిది పేరులేకనెయున్నది। దారిదప్పి చరించుమనుగుణ తామసులకది లేనిదీ ॥౫౨॥ పంచవింశతిఆత్మగానిది పంచబ్రహ్మలు లేనిదీ। ఆదిసన్మునివరులకెల్ల నభేద్యమైతానున్నదీ ॥౫3॥ వేదమతశిద్ధాంతులకు అది వేద్యమెన్నడుగానిదీ। వాదభేదము

Dr K Dayanandaswamy eBooks

లేకనంతట పొసుకొనితానున్నదీ ॥౫౪॥ ఏమిలేదేమిలేదనియేదేమిలేక నెయున్నదీ యేమిలేనిది లేక నేతానేకమెన్నఁడుగానిదీ ॥౫౫॥ తానసేయెనకేమిలేనిది ధర్మాధర్మముగానిదీ । తాననేఅద్వైతవాదుల తరముగాక నెయున్నదీ ॥౫౬॥ మనసులేని దిగనుకఅది అమనస్కమనరాకున్నదీ। ఘనమనోహరరాజయోగుల కలవియె న్నఁడుగానిదీ ॥౫౭॥ ఇతరమెన్నఁడులేనిది అది యింతయెంతనరానిదీ । పతితులై విలసిల్లుమూఖులగలికి దూరంబైనదీ ॥౫౮॥ సకలశాస్త్రపురాణములకదినికర మైతానున్నదీ । శుకులవంటివిరక్తులకుఅది సూచనెన్నఁడుగానిదీ ॥౫౯॥ మఱుగు లేనిది తెఱుగులేనిది మంత్రతంత్రములేనిదీ। ధరణిలోగురుసేవజేయని యధర్ముల కుఅదలేనిదీ ॥౬౦॥ విగ్రహారాధనలుగానిదనుగ్రహంబులేకున్నదీ ।జాగ్రత్స్వప్న సుషుప్తులనుతా జెందకనులేకున్నదీ ॥౬౧॥ యోగయోగాతీతమైనసం యోగమె న్నఁడులేనిదీ । రాగద్వేషములేనివారికి లక్షణంబైయున్నదీ ॥౬౨॥ కలిమిలేనిదిబ లిమిలేనిద కలతయెన్నఁడులేనిదీ । కులముజెరుపుపతితులకు అది గురుతులేక నెయు న్నదీ ॥౬౩॥ గతియులేనిది మతియులేనిది రతియులేక నెయున్నదీ। యితరమైన దియించువారికి అతరమైతానున్నదీ ॥౬౪॥ ఎందుజూచినవున్నది అది యెందులే క నెయున్నదీ । సందులేకనుయెందుబోకను అందిపొందికలేనిదీ ॥౬౫॥ ఒప్పుతప్పులు లేనిది అది ప్రూహభావనగానిదీ । చెప్పచూపగరానిది అది చేటులేక నె యున్నదీ ॥౬౬॥ మూలమాయకుమూలమగు త్రిమూర్తులకుయోగానిదీ । కాల నేమములేకఅది । బహుకాలమదియైయున్నదీ ॥౬౭॥ క్షేత్రపాత్రవిరహితమైన ది జన్మశూన్యంబైనదీ । క్షేత్రమెన్నఁడులేక అది సాక్షాత్కరంబైవున్నదీ ॥౬౮॥ ఉత్తమోత్తమమగుచు అది సర్వోత్తమునుతానైనదీ । సత్తుచిత్తానందమనియే సగుణబ్రహ్మముగానిదీ ॥౬౯॥ వర్ణరూపముగానిది షడ్వర్గమెన్నఁడుగానిదీ కర్ణనేత్రములొత్తిచూచిన కళలకందగరానిదీ ॥౭౦॥ ఇష్టమన్నదిలేనిది వుచ్ఛిష్టమెన్నఁడుగానిదీ । అష్టమూర్తులకీపలావల అంతమైతానున్నదీ ॥౭౧॥ యో గయోగాతీతమై సంయోగమెన్నఁడులేనిదీ । రాగరోషమదాంధులకు నది రహ స్యమైతానున్నదీ ౭౨॥ సత్యసత్యమురెండుగానిది సతముగాక నెయున్నదీ । ప్ర త్యగాత్మ శివోహమనియేభ్రవికారములేనిదీ ॥౭౩॥ గద్యపద్యములాదిగాగల కావ్యకల్పనలేనిదీ । మద్యపానము సేయువారికి మధ్యమైతానున్నదీ ॥ ౭౪ ॥

Dr K Dayanandaswamy eBooks

సకలబ్రహ్మాండములుతనలో జాడదెలియకవున్నదీ। సకలదేహము లేనివారికి సకలమైకలశున్నదీ ॥౭౫॥ లక్ష్యభేదములేనిది నిర్లక్ష్యలక్ష్యంబైనదీ। అక్షరాక్షరదోషరహితంబన్న దెరుగకయున్నదీ ॥౭౬॥ మీరుమేమనరానిది అది వారు నేననరానిదీ। మారుజన్మములెత్తువారికి మరుగుపడితానున్నదీ॥ ౭౭ ॥ త్రిగుణములుతాకానిది అది తీవ్రశాంతముగానిదీ। గగనపంచక శూన్యమైనది కంప్లకగుపడకున్నదీ ॥ ౭౮ ॥ ఒక్కటైననుచింతలేనిది వకటిరెండనరానిదీ వక్కటయ్యెసమస్తమునకది వకటిగాకనె యున్నదీ ॥ ౭౯ ॥ గురువుశిష్యులమనియుపోయిన గురుతులేకనెయున్నదీ। నరుడుదెలుపుట యేమొకా యిది నాకు నీకనరానిదీ ॥౮౦॥ చిక్కదెవరికిదక్కదెవరికి చిక్కిచిక్కక యున్నదీ। యెగ్గుతగ్గుల నెంచువారికియెచటజూచినలేనిదీ ॥౮౧॥ తెరకుయీవలతెరకు ఆవలతెలియలేకనెయున్నదీ।సరకుసేయకమూడుమది అరిచేతిలోతానున్నదీ।౮౨ ప్రజ్ఞలేకనెయున్నది అది ప్రకటమెన్నడుగానిదీ। యజ్ఞక్రితువులు యెన్ని జేశిన యెన్నటికిఅంటనిదదీ ॥౮౩॥ బయలురూపంబయిన యీపరబ్రంహ్మవాసనలేనిదీ బయలుఅయిదిటిమీదిది నిర్ణయలుతాననరానిదీ ॥ ౮౪ ॥ నాదబిందు కళలమూటికనాడియనరాకున్నదీ। వేదమతశిద్ధాంతములకది వేద్యమెన్నడుగానిదీ ॥౮౫॥ సత్యజ్ఞానమనంతబ్రంహ్మము జాడలేకనెయున్నదీ। కృత్యమెన్నడువిడువజాలని క్రూరులకుఅదిలేనిదీ ॥౮౬॥ నీలమాంబకుఆలయంబై నిజమునిజమైయున్నదీ। రాళ్లపూజలుసేయువారికి రహస్యమైతానున్నదీ ॥౮౭॥ మూలమేమియులేనిది అది మూర్ఖులకుకనరానిదీ। మేలుమేలై యుండు సజ్యోస్న్మక్తితానై యున్నదీ॥౮౮॥అల్లమాప్రభుప్రలకు నాలీలన్నదేమియులేనిదీ।యెల్లలోకములందుయెవరికి యెరుకలేకనెయున్నదీ ॥౮౯॥ విశ్వదాభిరామవేమన విడువసేరకయున్నదీ। విశ్వమందునకొందరికి అది విమలమైతానున్నదీ ॥౯౦॥ పరువుగాయిది కృష్ణమూర్తికిపాలిదైవంబైనదీ। గురుకబీరుకుయెరుకకెరుపై కుదిరికుదురైయున్నదీ ॥౯౧॥ సారెకునుసంసారవారధి దూరువారికి లేనిదీ। మీరుసాహేబునూర్ మహంమ్మదు గారినెడతెగకున్నదీ ॥౯౨॥ కలియుగంబునమాయకాపురకలికిమూలముగానిదీ। ఆలకిమహంమ్మదుగారికిని అది అట్లుబాయకయున్నదీ ॥౯౩॥ ఉండిలేనిశరీరమందునవున్నదనరాకున్నదీ ।నిండి అంతటనిక్కమెరు

Dr K Dayanandaswamy eBooks

గక నిజమునిజమై యున్నదీ ॥౯౪॥ చెన్నపట్టణానై పురీ విశాకపట్టణమూదిగో; యున్న యొకశివయోగగురులకునున్నతంబై యున్నదీ ॥౯౫॥ దొంగబాటలుకానిది అది దోషరహితంబైనదీ। లింగధారులవఘగులకు అది లీనమెన్నడుకానిదీ ॥౯౬॥ చదువువారికి విన్నవారికి చాలుచాలై యున్నదీ। కొదువలేనిదిగనుక అది రతి కోర్కెలేమియు లేనిదీ ॥౯౭॥ షట్సమాధులకందరానిది। సమరసైక్యము లేనిదీ। షడుస్థలంబులుకానిది తనసరికిసరిసరిగానిదీ ॥౯౮॥ అచలభక్తశ్రేణికెప్పుడు ఆశ్రమంబై యున్నదీ। సచలమై చెడిపొయ్యెవారికి జాడదెలియక యున్నదీ ॥౯౯॥ మతములేనిది వ్రతములేనిది మహిమ లేమియు లేనిదీ। సతతమును శివనామదీక్షిత సమ్మతంబై యున్నదీ ॥౧౦౦॥ పరమపదమనరానిది అదిపరమరహితంబైనదీ పరమరాశ్యులగురునికృపగల భక్తులకునైనదీ ॥౧౦౧॥ ఫలితమైగిరినాథునకు నెడబాయకనుతానున్నదీ। కలతవాక్యముగాదయిది గురుకరుణకారణమైనదీ ॥౧౦౨॥ అణుమహత్తనరానిది అది అతివినోదంబయినదీ। ప్రణవమహాధ్వనులకుచిక్కనప్రభువులకు అదిలేనిదీ ॥౧౦౩॥ ఆదిఅంత్యములేనిది అదినాదబిందువుగానిదీ। కాదుకాదనలేదులేదనకర్తలేకనెయున్నదీ ॥౧౦౪॥ వేదసారాతీతవిమలవిచారులకేనిజసామ్మదీ। శ్రీధరులశేవించికనె శివరామదీక్షితవరులదీ ౧౦౫॥ కంబలూరప్పయ్యమంత్రికికరుణదీక్షితపరమదీ। ఆకంబలూరప్పయ్యనొసగెనుఘనుడుతనశిష్యునకదీ ॥౧౦౬॥ పరశురామవంశశీతాపతికి దొరికెనుపదవదీ। సరసమతియని భాగవతశ్రీకృష్ణునకుపదేశంబదీ ॥౧౦౭॥ ఏమిజెప్పుదుపరమగోప్యము యెందుదోచకయున్నదీ। యేమిలేకను యేమిగాకను యేమెయేమనరానిదీ ॥౧౦౮॥ * * * *

* పరబ్రహ్మానందబోధము. *

సీ॥ ఇట్టిదట్టిదనుచు నెరిగింపరానిది। విప్పిచెప్పుటకును చొప్పడనిది।
పట్టువిడుపులేనిపరమార్థభావంబు। తెలియబరతుఁ వినుము లలనసీకు॥

Dr K Dayanandaswamy eBooks

* బ స వ శ త క ము *

కం॥ వస్తుప్రగాఢస్థలంబై * యస్తంగతమెప్పుడు లేక * నమలంబగుచున్ ।
సుస్థితిగనుండుపూర్ణము * ప్రస్తుతముగగానుపించు * పరునకుబసవా॥

కం॥ చెప్పగమూపగరాకను * గొప్పయుకొంచెంబుగాక * గోప్యంబగుచున్ ।
తిప్పలుముప్పును లేకను * చొప్పునునిర్లేప్యమపరము * సుఖముగబసవా॥

కం॥ సంతతముసొక్కరీతిగ * చింతలువింతలును లేక * స్థిరమైయెప్పుడున్ ।
అంతము లేకనునంతట * యింతింతనరాకయుండు * యిచ్ఛకుబసవా॥

కం॥ పట్టగముట్టగరాకను * బట్టబయలులోననుండు * భక్తునకెపుడున్ ।
పుట్టుటగిట్టుటలేకను * యిట్టట్టనరాకయుండు * నెరుకకుబసవా॥

కం॥ త్రిగుణములకంటకెప్పుడు * సగుణమునిర్గుణముగాక * సాక్షియుగాకన్ ।
సుగుణులకులభ్యమగుచును * నగుణములోనచలమగుచు * నలవడుబసవా॥

కం॥ విద్యావిద్యలులేకను * భేద్యాభేద్యంబుగాక * భీతియులేకన్ ।
ఆద్యంబైసాధ్యముని * ర్వాద్యంబైయుండునెపుడు * వనరుగబసవా॥

కం॥ సాధ్యాసాధ్యముగాకను * బోధ్యాబోధ్యంబు లేక * పూర్ణంబైయున్ ।
రాధ్యారాధితమెరుగక * బాధ్యాబాధ్యంబుగాదు * పరశివబసవా॥

కం॥ సర్వాతీతమనంతము * సర్వాజ్ఞాతీతమగుచు * నిశిపగలనకన్ ।
పూర్వాపరములబొందక * నిర్వాచ్యంబగునుబయలు * నిరుపమబసవా॥

కం॥ నిర్లక్ష్యమునిశ్శబ్దము * నిర్లోకమునిరతిశయము * నిరుపద్రవమున్ ।
నిర్లేపమనుపమంబై * దుర్లక్ష్యంబగునుశివుడు * దృఢముగబసవా॥

కం॥ కర్తృత్వముభోక్తృత్వము * స్మర్తృత్వముహర్తృత్వ*శతృత్వంబున్ ।
జ్ఞాతృత్వమువక్తృత్వము * మిత్రత్వములేకయుండు * మేదినిబసవా॥

కం॥ ధైర్యత్వముఁ గ్రౌర్యత్వము * శౌర్యత్వమవార్యవీర్య * చౌర్యత్వంబుల్ ।
ధుర్యత్వాచార్యత్వము * కార్యత్వనివార్యచర్య * గలుగదు బసవా॥

కం॥ దృష్టత్వముఁ ద్రష్టత్వము * కష్టత్వస్పృష్టినష్ట * కర్మత్వంబుల్ ।
వ్యష్టిత్వసమష్టిత్వము * దృష్టత్వము లేమి బయలు * దృష్టము బసవా॥

కం॥ కడలేని జలధికైవడి * యెడతెగని నభంబు పగిది * యెఱుఁగఁగరాకన్ ।
వడిగాయు నెండచాడ్పున * విడువక తానుండు పరము * వినుతిగ బసవా॥

కం॥ పశుసపశువిపశువి * చక్షుణమోక్షారురుక్ష * క్షురముక్షరముల్ ।
రక్షణసాక్షివిచక్షణ * నిక్షేపతితిక్ష లేదు * నిజముగ బసవా॥

కం॥ మొసఁగుటముసుగుటతిరుగుట * పెరుగుటవిరుగుటయొనరయ * పెంపొందుటయున్ ।
అరుగుటకరుగుటతరుగుట * వరుగుట మొరుగుటయు లేదు * వరగురు బసవా॥

గీ॥ దేశమును విడిచి వేరొక * దేశంబునకరుగు వేళ * దేదీప్యంబై ।
దేశాదేశముమధ్యా * కాశంబై చిన్మయంబు * గనుపడు బసవా॥

కం॥ పూరాయనదుమనుండును * వారిజభవవామదేవ * వైకుంఠపతుల్ ।
కోరిన దేఆపదవది * పేరైతే చెప్పలేను * పెద్దల మొఱుటన్॥

* వేదాంతదర్పణము. *

కం॥ తుద మొదలు లేకనొకటై * యిదివిశ్వంబాక్రమించి * యినశశిభంగిన్ ।
పదునాలుగు భువనంబులు * పదపడి వెలిగింపుచుండె * బయలై యెపుడున్॥

కం॥ అనలంబులోనజొచ్చిన * తణకదు దగ్ధంబుగాదు * తగవారధిలో ।
మునిగిన తడియదు వణకదు * జననముమరణంబు లేని * పరిపూర్ణంబున్॥

కం॥ పిలచిన నేమని పల్కదు * దలచిన దగ్గరకు రాదు * తన నేమరకన్ ।
గొలచిన సంతసమొందదు * ప్రళయాంతంబైన * సుస్థిరంబుగనుండున్॥

కం॥ బట్టుటకు చేత చిక్కదు * ముట్టుటకున్ యలవిగాదు * మూలము లేకన్ ।
దట్టంబై వెలుగుచును * సృష్టిది బయలగును బ్రహ్మ * మదియన జెల్లున్॥

Dr K Dayanandaswamy eBooks

Dr K Dayanandaswamy eBooks

* కా లు వ కో ట ప్ప గా రి అ చ ల త త్వ ము. *

రాగము-తోడి*చాపుతాళము.

నమ్మిశిష్యులగాంచుమనిశివ । రామదీక్షితులన్నది ।
కమ్మకొనిబ్రంహ్మాండమంతయు । కదలకగుపడుచున్నది ॥౧॥
చలికియెంతకువానకెప్పుడు । అలసటేమియులేనిది।
పలుకుభావముఅంటదదుగో । పరబ్రంహ్మమురూపది ॥౨॥
ఆదిమధ్యాంతములులేనిది। యచలమైతానున్నది।
సూదిమోపనుసందులేకను । చూడశక్యముగానిది ॥౩
పరమపదకైలాసభావము । గురువరేణ్యులకెరుకది ।
ధరణిలోపలమూఢమతులకు । దలచనలవియుగానిది ॥౪॥
పుట్టుగిట్టులుబొరయకెప్పుడు । బట్టబయలైయున్నది ।
గుట్టుదెలియనినరులుయముని । పట్టుబడిచనిపోయెది ॥౫॥
పంచభూతములెరుకగూడి । ప్రపంచరూపకమైనది ।
గాంచనేరకదుర్జనావళి । ఘనమునీచముతెన్నది॥౬॥
జడలుదాల్చియుజపితులైనను । పుడమినదిగనరానిది ।
ఘుడ్డియాలోగనవచ్చు-గురుని । కభిముఖంబైయున్నది ॥౭॥
కులమునాచారంబునెన్నిన । కుటిలులనుఖండించెది ।
చలనయచలపుసంధిదెలిశిన । జగద్గురువులమహిమది ॥౮॥
కలియుమేల్కనిగాంచియణగిన ।క్రమముగానేగురుతది।
ఎరుకజేసినవేదశాస్త్రము ।లెరుకకేవినసొంపది॥౯॥
ఎరుకజూచియెరుకజూసి । యెరుకెచనిపోచున్నది ।
ఎరుకబాసినబ్రహ్మవేత్తలు । యెరుగనికసేమున్నది ॥౧౦॥
నామరూపక్రియలులేనిది । నరులకదిగనరానిది ।
స్వామిగాలబుగారికృపను । భక్తులకరమైనది ॥౧౧॥
సాధనేమియులేకసద్గురు । బోధరూపకమైనది ।
గాధలన్నియునీడజేసిన।గాలబుగురుకరుణది ౧౨॥

ఏసకలజగములున్న వనిబయలు । లెన్న డెరుగకయున్నది।
మీరక సద్గురువాజ్ఞ శిష్యుల । కోరియుపదేశించెది ॥౧౩॥
దారిదప్పియునూతగూలిన । ధనికునీచందంబది ।
అరుగుకరుగుపరుగువారుగు । మొరుగుతరుగులు లేనిది॥౧౪॥
హరిహరబ్రహ్మాదియోగులు । పరమపదమనదగినది ।
మురయుచునుకడబైలుపొడగని । మరలయికరాబోదది ॥౧౫॥
గురువులునుపుదరంబుకోసము । గోణుగుచుండుటకాదది।
స్థిరుడుపరశురామవరనర । శింహ్మదాసునికవితది ॥౧౬॥
కీలుగనుగొనిభాగవతుల । కృష్ణదాసునికవితది ।
మేలుకొనికందార్థములను । గ్రోలుయిన్నుటతోంబది ॥౧౭॥
చెప్పెద్వాదశిగురుషుగాలబు । జేరియూరికెయున్నది।
తప్పెషోడశికాల్వకో । టప్పబయలైయున్నది ॥౧౮॥



* నిర్గుణతత్త్వ గురురాయశతకము. *

గీ॥ క్రిందుమీదనుమధ్యనుసందులేక । నందశక్యముగాకనునన్ని దిశల।
నిండియుండును బ్రహ్మంబునిబిడముగుచు । గణపతీశ్వరగురురాయకవిసుగేయ ॥

గీ॥ బయలుబయలయిగోప్యమైబలుకరాక । రాకపోకలచేతచీకాకుగాక।
నున్నదున్నట్లుజూచియునూరకున్న । గణపతీశ్వరగురురాయకవిసుగేయ ॥

గీ॥ స్వానుభవమునకందకస్వామిగాక । కారణముకార్యమునుగాకకంటికెదుట ।
గానుపించెడిబ్రహ్మంబుగానలేరు । గణపతీశ్వరగురురాయకవిసుగేయ॥

గీ॥ పరములోపలదారుండిపరముగనక । పరువులెత్తేరు నానాప్రల్పలుదెరగుల ।
పరమనంగనుపరలోకపదవియగునె । గణపతీశ్వరగురురాయకవిసుగేయ॥

గీ॥ మంత్రయంత్రములునుగాదుమతముగాదు । తంత్రములుగాదుదేనితోదగులు లేదు।
లేదులేదనబ్రహ్మంబులేకపోదు । గణపతీశ్వరగురురాయకవిసుగేయ॥

గీ॥ ఎచటనేయాశజూచిననచటనెల్ల । నచలమైపూర్ణమై దోచుటుచితమెపుడు ।
నదెగదా సత్యయోగసమాధియనగ । గణపతీశ్వరగురురాయకవిసుగేయ॥

గీ॥ కార్యకారణభ్రమతలుకాలిపోక । కనులకెదుటను బ్రహ్మంబుగాంచలేరు ।
యతిరహస్యముబయలయియలరుచుండ । గణపతీశ్వరగురురాయకవిసుగేయ॥

గీ॥ ఎట్టివారలకైనజేపట్టరాని । దానిబట్టితిమనిననుదబ్బరేను ।
పలుకరానట్టిబ్రహ్మంబుబట్టుటెట్లు । గణపతీశ్వరగురురాయకవిసుగేయ॥

గీ॥ క్షరముగాదక్షరముగాదుసగుణనిర్గు । ణములుమరిగాదు తేజోగుణమునుగాదు ।
యేమియనరాదుపూర్ణమేయెపుడుగనిన । గణపతీశ్వరగురురాయకవిసుగేయ॥

గీ॥ వెనుకకాలేదుయిప్పుడుగననగాదు । ముందుగాబోదుమనసునకందరాదు ।
యెందుజూచినబ్రహ్మంబుసందులేదు । గణపతీశ్వరగురురాయకవిసుగేయ॥

గీ॥ బయలుయాకాశమునుగాదుబ్రహ్మమనుచు । బ్రహ్మవిధులందరును నమ్మబలుకుపలుకు ।
దబ్బరనినమ్మకున్ననుదబ్బగలదె । గణపతీశ్వరగురురాయకవిసుగేయ॥

గీ॥ తనకువెలుపలలోపలదర్శ్యమునగను । దనరిదానుండెనచలంబుదరుగకెపుడు ।
దాననెఱితెల్విపోయినదానెయగుచు । గణపతీశ్వరగురురాయకవిసుగేయ॥

గీ॥ జాతినీతులులేకనుజననమరణ । యాతనలయొడవానలచేతజిక్క ।
వడనిపూర్ణముదెలసినవాడవీవె । గణపతీశ్వరగురురాయకవిసుగేయ॥

---

* రేగుప్తి రాగము- ఆటతాళము. *

పల్లవి.

నాపాలిబ్రహ్మమేమంచు । యెట్టి । రూపమనుచుబల్కుచుందు॥నా॥

అనుపల్లవి.

చూపురూపులనడుమ దాపైయున్నది । యిక । నాపాపపుణ్యములు స్వరూపవ

Dr K Dayanandaswamy eBooks

శూన్యములాయె ॥నా॥ ॥౧॥

* చ ర ణ ము లు *

ముక్కు-ముఖాదులు లేనిది। వెలిదృక్కు-లోదృక్కు-నుగానిది। యెక్కడజూచిన జొక్కమైయున్నది। నొక్కి-చెప్పదమన్న నోరెత్తనివ్వనిది ॥ నా ॥ ౨ ॥ యండ లోపలయుండకున్నది। నిండుపండువెన్నెల పాలుగానిది। అండపిండాండబ్రహ్మాండములందెల్ల। నుండి తెలియరాక దండిదైయున్నది ॥ నా ॥ ౩॥ భేదవాదులకందరానిది। శమదమాదులుగలవారి పాలిది। ఆదిమధ్యాంతో దయాదులులేనిది। నాదిసీదనియెడి వాదుజెరి చెడిదది ॥ నా ॥ ౪ ॥ ఆకాశమునుగాక యున్నది యది నిరాకాశమనిపించుకొన్నది। సాకారమును మరి నిరాకార మునుగాక। లోకాలోకములనులోబరచుకొన్నది ॥ నా ॥ ౫ ॥ పొట్టుపొరేమియు లేనిది। యది విరాట్టు స్వరాట్టును గానిది మొట్టమొదలెవరకి బట్టుబడకతన। గుట్టుదెలసిన వెనుకబట్టబయలైనది ॥ నా ॥ ౬ ॥ యోగులకునుగానరానిది। విషయభోగులకెటుజిక్కు-చున్నది। యోగభోగపరిత్యాగిపూపరమవిరాగిగణపతిగురుభాగదేయంబది ॥ నా ॥ ౭ ॥ నారాయణాత్పరమైనది। తత్వవారాశాతీతపథంబది। అనూఘుడగుసుబ్బరాజుకృష్ణుడెయది। యీరీతిదని జెప్పనేరికలవైనది ॥ నా॥౮॥

* వే దాం త ద ర్ప ణ ము *

కం॥ మీనాసందునమీదను * లోనను వెలపలనునిండి * లోపములేకన్।
నానాగుణరహితంబై * గానబడుచునున్నబయలు * గనుగొనవలయున్॥

కం॥ మొదలునుతుదయునువయసును * ముదిమియు సుఖదుఃఖ మోహమును జన్మములే।
నిదియెప్పుడొక్క-రీతిని * గదలకనిట్లున్నబయలు * గనుగొనవలయున్॥

కం॥ పరిపూర్ణమచలమనినను * పరమపదంబనినబట్ట * బయలనియనిన్।
గురుగుహ్యమనినన్నొక్కటె * నరయగనామములు వేరయైవిలసిల్లెన్॥

* సం పం గి మ న్న శ త క ము *

కం॥ కనరాదన్ననుశూన్యము * కనవచ్చునటన్న * జగముగాదది వెలిగా
ననుభవవేద్యము బ్రహ్మము * సనకాదిమునిప్రసన్న * సంపగిమన్న।

Dr K Dayanandaswamy eBooks

* అ వ ధూ త గీ త లు *

శ్లో॥ బాలస్యవానిఖిలభోగహితస్యవాపి ।
మూర్ఖస్యసేవకజనస్యగృహస్థితస్య ।
ఏతద్గురోఃకిమపినైవవిచింతనీయ్యం ।
రత్నంపరిత్యజతికోప్యశుచిప్రవిష్టం॥౧॥

శ్లో॥ నైవాత్రకించిదపివత్సవిచింతనీయ్యం ।
గ్రాహ్యంపరంగుణవతాఖిలుసారమేవ ।
సింధూరతత్రతిలకాదివనాదశూన్య ।
పారంనకింనయతినౌరివగంతుకామాన్॥౨॥

శ్లో॥ యత్తేనైవఖినాయేన । విశ్చలేనచరాచరం ।
గ్రస్తంస్వభావతఃశాంతం । చైతన్యంగగనోపమం॥౩॥

శ్లో॥ అయత్నాచ్చాలయేద్యస్తు । ఏకఏవచరాచరం ।
సర్వగంతత్సదాభిన్న । మద్వైతంవర్తతేసదా॥౪॥

శ్లో॥ అహమేవపరోయస్మా । త్సారాసారతరంశివం ।
నిగమాగమవినిర్ముక్తం । నిర్వికారంనిరాకులం॥౫॥

శ్లో॥ సర్వావయవనిష్క్రాంతం । తదహంత్రిదశాలయం ।
సంపూర్ణతాంనగృహ్ణామి । విభాగంత్రిదశాధికం॥౬॥

శ్లో॥ మాయావసాశ్రయోదేహో । కింకరిష్యామిత్యపిమాన్ ।
ఉత్పద్యంతేప్రలీయ్యంతే । బుద్బుదాశ్చయథాంబుభిః॥౭॥

శ్లో॥ మహాదాదీనిభూతాని । మహద్దైకసదైవహి ।
మృదుద్రవ్యేషుతీర్థేషు । గుడేషుకటుకేపిచ॥౮॥

శ్లో॥ కటుకత్వంచగాఢ్యంచ । మృదుత్వంచయథాజలే ।
ప్రకృతిఃపురుషస్తద్వ । దభిన్నఃప్రతిభాతిమే॥౯॥

Dr K Dayanandaswamy eBooks

శ్లో॥ సర్వాఖ్యారహితంయచ్చ । సూక్ష్మాత్సూక్ష్మతరంపరం ।
మనోబుద్ధీంద్రియాతీత । మతర్క్యంచజగత్పతిం॥ ౧౦॥

శ్లో॥ అదృశ్యంసహజంయత్రి । హ్యహంతత్రికథంభవేత్ ।
త్వమేవాహికథంతత్రి । కథంతత్రిచరాచరం॥౧౧॥

శ్లో॥ నభోపమంచయత్ప్రోక్తం । తదేవగగనోపమం ।
చైతన్యందోషహీనంచ । సర్వంసంపూర్ణమేవచ॥౧౨॥

శ్లో॥ పృథివ్యాంచలితన్నైవ । న్మారుతాచనవాహితం ।
వారిణాపిహితంనైవ । తేజోమధ్యేవ్యవస్థితం॥౧౩॥

శ్లో॥ ఆకాశంతేనసంవ్యాప్తం । తదవ్యాప్తంచకేనచిత్ ।
నబాహ్యాభ్యంతరందిష్టం । నవిభేదంనిరాకులం॥౧౪॥

శ్లో॥ సుసూక్ష్మత్వాదదృశ్యత్వా । నిర్మలత్వాచయోగిభిః ।
సాలంబనాదియత్ప్రోక్తం । క్రమాదాలంబనంత్యజేత్॥౧౫॥

శ్లో॥ సంతతాభ్యాసయుక్తస్తు । నిరాలంబోయదాభవేత్ ।
తదైనలియ్యతేచేతో । గుణదోషవివర్జితం॥౧౬॥

శ్లో॥ అచిత్సుఖస్యరౌద్రస్య । మోహమూఢప్రదశ్యచ ।
భవత్యేవవినాశాయ । హ్యామోహంసహజాకృతం॥౧౭॥

శ్లో॥ భావగమ్యంనిరాకారం । సాకారందృష్టిగోచరం ।
భావాభావవినిర్ముక్తం । అంతరాత్మేతదుచ్యతే॥౧౮॥

శ్లో॥ భావాభావోద్భవేద్విశ్వ । మంతఃప్రకృతిరుచ్యతే ।
అంతరాదంతరంజ్ఞేయం । నారికేళజలంయథా॥ ॥౧౯॥

శ్లో॥ భ్రాంతిజ్ఞానేస్థితంబాహ్యం । సమ్యజ్ఞానంతుమధ్యమం ।
ధ్యానమభ్యంతరంజ్ఞేయం ।నారికేళజలంయథా॥౨౦॥

Dr K Dayanandaswamy eBooks

శ్లో॥ పౌర్ణమాస్యాంయథాచంద్రః । ఏకఏవాత్మనిర్మలం ।
తతస్తాత్తారాఃప్రశ్యేయుః । ద్విధాదృష్టివిపర్యయాత్ ॥౨౧॥

శ్లో॥ వాచావధిరనాత్మాచ । గీయ్యతేనామకోటిభిః ।
గురుప్రజ్ఞాప్రసాదేన । మూర్ఖోవాయదిపండితః ॥౨౨॥

శ్లో॥ యస్తుసంబోధ్యతేతత్వం । విరక్తాభవసాగరాత్ ।
రాగద్వేషవినిర్ముక్త । స్సర్వసత్వహితేరతః ॥౨౩॥

శ్లో॥ దృఢబోధశ్చసంగచ్ఛే । త్సగచ్ఛేత్పరమంపదం ।
ఘటేభిన్నఘటాకాశో । మహాకాశేవిలియ్యతే ॥౨౪॥

శ్లో॥ దేహాభావేతథాయోగి । స్వరూపేపరమాత్మనః ।
యుక్తంయత్కర్మముక్తానా । మవిద్యంతేపికాంగతిః ॥౨౫॥

శ్లో॥ నయుక్తంకర్మయుక్తానా । నతిత్సంతేపికాంగతిః ।
యాగతిఃకర్మయుక్తానాం । సాస్వరావిందిర్యావధిః ॥౨౬॥

శ్లో॥ యోగినాంయోగతిఃకోపి । వాగీశాద్యైర్నబోధితా ।
ఏవంజ్ఞాత్వాత్వముంమార్గం । యోగినాంనైవకల్పితం ॥౨౭॥

శ్లో॥ వికల్పవర్జితోతేషాం । స్వయంసిద్ధిప్రజాయతే ।
తీర్థేవాప్యంత్యగేహేవా । యత్రకుత్రాపివామృతః ।
నైవగీపశ్యతేగర్భం । పరబ్రహ్మణిలిష్యతే ॥౨౮॥

శ్లో॥ సహజమృజుమచింత్యంయశ్యపస్యత్స్వరూపం ।
ఘటయతియదిచేచ్చాలియ్యతెనైవదోషః ।
నిర్ద్వంద్వనిర్మోహమచింత్యశక్తి ।
తమీశమానందముపైతిశాశ్వతం ॥౨౯॥

శ్లో॥ ముద్రాదికంచాపినయత్రభాసతే
తమీశమాత్మానముపైతిశాశ్వతం
వేదోనదీక్షానచముండనక్రియా ।
గురుర్నశిష్యోనచమంత్రసంపద ॥౩౦॥

Dr K Dayanandaswamy eBooks

శ్లో॥ నశాంభవం శాక్తమకార్మికంవా। నపిండరూపం చపదాదికంవా।
ఆరంభనిష్పత్తిఘటాదికంవా।తమీశమాత్మానముపైతు శాశ్వతం॥౩౧

శ్లో॥ యస్యస్వరూపేణ చరాచరంజగ। చోత్పత్తిదృశ్యతేలియ్యతేవా కదాచిత్
పయోవికారోఽఇవ ఫేనబుద్బుదా।తమీశమాత్మానముపైతుశాశ్వతం

శ్లో॥ నానాత్వమేకత్వమధోఽభయత్వ।
మణుత్వదీర్ఘత్వమణుత్వశూన్యతా।
మాతృత్వమేయంత్వసమస్తవర్జితం।
తమీశమాత్మానముపైతుశాశ్వతం॥౩౨॥

శ్లో॥ నసున్నిరోధోఽనచదృష్టిరాసనం।
బంధోవిబంధోఽనచయత్రిభాసతే।
నాదప్రకారోఽపినయత్రకించి।
త్తమీశమాత్మానముపైతిశాశ్వతం॥౩౪॥

శ్లో॥ మనోనబుద్ధిర్నశరీరమింద్రియం।
తన్మాత్రస్వరూపాణినభూతపంచకం।
అంబ్వాకృతిశ్చాపినయత్స్వరూపం।
తమీశమాత్మానముపైతుశాశ్వతం॥ ॥౩౫॥

శ్లో॥ విధిర్నిరోధఃపరమాత్మతాంగతః।
శివస్వరూపేణచభేదవర్జితం।
శౌచంనశౌచంనహిలింగభావనా।
తమీశమాత్మానముపైతిశాశ్వతం॥ ॥౩౬॥

శ్లో॥ మనోవచోయత్రనశక్తమీరితుం।
తనుంకథంచిత్గురూపదేశః।
పాయఃకథాముక్తపతిగ్నరూణాం।
క్వచిత్చిత్రంచమహంప్రపశ్యతే॥౩౭॥

శ్లో॥ విందతివిందతినహినహిమంత్రం। నహినహిఛందోలక్షణతంత్రం।
సమరసమగ్నో భావితపూతః। ప్రలపితమేతత్పరమవధూతః॥౩౮॥

* ఇతి * శ్రీఅవధూతగీతాయాం దత్తాత్రేయగోరక్షసంవాదే *
ద్వితీయప్రకరణం.

Dr K Dayanandaswamy eBooks

* తత్త్వము *

పల్లవి

బ్రహ్మమదుగో చూడుడీ। చూచి పునర్జనవరహితముగానుండీ॥

అనుపల్లవి

బ్రహ్మజనకనవబ్రహ్మాదిదేవులు। బ్రహ్మానందాతీతం భజన జేశేటిపర ॥బ్ర॥౧॥

చరణములు

ధర్మాధర్మము లేనిదీ ఆవస్తువ నిర్మలమైయున్నదీ। కర్మహీనులాకు గనుపడు చున్నాది। దుర్మార్గులకు చాలా దూరమైయున్నట్టి ॥బ్ర॥౨॥ చూపులకందానిదీ చూతామంటే రూపాముగనరానిదీ। రేపుమాపులేని రూపాముతో డుత వ్యాపించియున్నాది వర్ణాశ్రమము లేక॥బ్ర॥౩॥ ఖండించరానట్టిదీ। ఖండించితే ఖండాముగానట్టిదీ। అండ్డబాయక అఖిలాండ్డకోటి బ్రహ్మాండభాండములు నిండూకయున్నాదీ ॥బ్ర॥౪॥ వున్నాదంటే లేనిదీ తాలేకుంటే వున్నట్టైతావున్నదీ। అన్నివస్తువలందు అరమూర లేకను। తిన్నగదీర్ఘమైదీప్తించియున్నట్టి ॥బ్ర॥౫॥ చింతాలు లేనట్టిదీ చింతలవాటి చెంతాకుబోనట్టిదీ। సంతాతమును బహుచింతాలు జేశేటి చింతాలుగలవాన్ని వంతు బాపున్నట్టి॥బ్ర॥౬॥ దోసాము లేనట్టిదీ దోసములా మోసాముగానట్టిదీ। వాసికెక్కినదోస వర్గాములనుబట్టి నాశమొందించితా భాసిల్లుచున్నట్టి॥బ్ర॥౭॥ పరమరహస్యాపుదీ అదేమంటె ప్రకటించరానట్టిదీ। మురయుచు భక్తిచే ముక్తిజెందేటివారి కిరవుగ గురుమూర్తియై ప్రీతితో జూపె॥బ్ర॥౮॥ సంగరహితమైనాదీ। లేదంటే నిస్సంగత్వమైయున్నాదీ। అంగాంగవర్జుల లింగయ్యగురురామ లింగయ్యగురురూప మంగీకరించిన ॥బ్ర॥౯॥

* తత్త్వము *

పల్లవి.

యేమని చెప్పుదునే। నిజగురు। నేమని చెప్పుదునే॥

అనుపల్లవి

యేమని జెప్పుదు నామరూపక్రియ। లేమియు లేని నిరామయ సద్గురు॥

చ ర ణ ము లు

చెప్పిచూపరాదు లేదని చెప్పవశముగాదు।తప్పక బ్రహ్మముతానేతానై చప్పుడు గాయని సర్వాంతర్యామిని॥ యే॥౧॥సాకారుడుగాడుగురుడునిరాకారుడుగాడు। ప్రాకటముగయీలోకములోపల యేకమనేకముగాకయున్నగురు॥ నే॥౨॥ వున్న దియనరాదు లేదని యెన్నవశముగాదు।వున్నదినిర్ణయ మెన్న డెరుంగదువున్న దివున్నట్లున్నగురునినే ॥యే ॥౩॥ అండాండముగాదు అది బ్రహ్మాండముతా గాదు । ఖండాఖండము రెండుగాక తా నిండియున్న అఖండరామగురు ॥నే॥౪॥

* వే మ న జ్ఞా న మా ర్గ ప ద్య ము లు *

తే॥ శ్రీకరంబుగ వేమన జెప్పినట్టి । పద్యముల నెవ్వ డేనియుపఠన సేయు ।
నట్టిపురుషుండుమనమునసట్టిదనుచు । జప్పరానట్టివస్తువ జేరు వేమా॥

తే॥ అచలతత్వమనగననుభవగమ్యంబు । చూపిచెప్పరాదుసూక్ష్మమదియె ।
మదికిదోచుగానిమర్మమెన్నగరాదు । విశ్వదాభిరామవినర వేమా॥

తే॥ ఊరునూరుదిరిగియున్న దిగన లేరు । మోరయె త్తిజూచి మొనయ లేరు ।
పారజూచుటది యెపరబయల్ గాదొకో । విశ్వదాభిరామవినర వేమా॥

కం॥ ఎనిమిదిదిక్కులుబయలై । యెనిమిదియింటికిని నారు నెక్కుడుబయలై ।
వినరానిబయలనడచిన।కనరాయచ్చోటనన్నుకలయుము వేమా॥

తే॥ బట్టబయలైనతత్వమే బ్రహ్మమనగ । నిట్టనిలువునమది జేర్చి నెగడవలెను।
జెట్టివలెదట్టిగట్టినజయము లేదు । గుట్టులోగుట్టుపరమంచుగూడు వేమా॥

తే॥ బ్రహ్మమేడననుచుబలువూఱువాడేరు । వెఱ్ఱిమూఢజనులవిధముజూడ ।
బ్రహ్మమన్నిటుండు బరిపూర్ణమైయుండు । విశ్వదాభిరామవినర వేమా॥

తే॥ కంటికంటిమనుచుగర్మాధికారంబు । వెంటబట్టితిరుగు వెఱ్ఱినరుడు ।
బట్టబైటను క్తిబాటించిచూడరో । విశ్వదాభిరామవినర వేమా॥

Dr K Dayanandaswamy eBooks

* కందార్థము *

౩౧ * సామర్థ్యమేమి జూపను * కామక్రోధాదికముల * గలయదనిశమే * ఖామునెరంగదు యితరులు * యేమనినను మారుబల్కు * దీబట్టబైలూ * దీనికి ప్రముక్కే * రితిరాజేజేలూ * నామరూపక్రియ నటనలన్నియుమీరి * యేమాని యనరాక యేకాకైయున్నాది * యీబట్టబైలూ * దీనికిప్రముక్కే * రితరాజేజేలూ॥

* భద్రాద్రిరామశతకము. *

సీ॥ సగుణనిర్గుణములు సదసత్తులునునిరా । కారసాకారముల్ గానిదేదొ ।
క్షేత్రజ్ఞక్షేత్రముల్ జీవజగంబులు । కారణకార్యముల్ గానిదేదొ ।
పాపపుణ్యంబులు బంధమోక్షంబులు। జ్ఞానకర్మంబులు గానిదేదొ ।
క్షరమక్షరంబులు సత్యమసత్యముల్ । ఖండమఖండముల్ గానిదేదొ ।
గీ॥ రాకపోకలు జెప్పంగ రానిదేదొ । అదియు కేవలపరిపూర్ణమనగనొప్పు ।
రమ్యగుణధామ భద్రాద్రిరామ । పరశురామనరశింహ్వదాససంరక్షితాంహ్వ॥

* భావార్థము. *

అ * సగుణ నిర్గుణములు సదసత్తులు సాకార నిరాకారములు క్షేత్రక్షేత్రజ్ఞులు జీవ జగములు కారణ కార్యములు పాప పుణ్యములు బంధ మోక్షములు జ్ఞాన కర్మలు క్షరాక్షరములు సత్యా సత్యములు ఖండా ఖండములు రాక పోకలు యీమొదలైన ద్వయదోషములు లేకయుండినది పరిపూర్ణము.

సీ॥ బ్రంహ్మాకల్పంబులు ప్రతియుగంబులుగాదు। సంవత్సరములు మాసములుగాదు।
పక్షముల్ తిథివార నక్షత్రములుగాదు । గ్రహయోగలగ్న కరణములుగాదు ।
పర్వముల్ ఋతువులు పగలురాత్రులుగాదు। వెలుగుచీకటిమేఘములునుగాదు।
యుదయాస్తమయములునుపకారమునుగాదు।త్రివిధకాలముగాదుదిశలుగాదు।
గీ॥ నాదబిందువుకళగాదునభముగాదు । జీవనిర్జీవులునుగాదు కేవలాత్మ ।
రమ్యగుణధామభద్రాద్రిరామపరశు । రామనరసింహ్వదాససంరక్షితాంహ్వ॥

Dr K Dayanandaswamy eBooks

౧౦౦ * కేవలాత్మ బ్రహ్మకల్పములు యుగములు మాసములు పక్షములు తిథి వార నక్షత్రములు గ్రహ యోగ కరణ లగ్నములు పర్వములు ఋతువులు పగళ్లు రాత్రులు చీకటి వెలుతురులు మేఘములు యుదయాస్తమయములు చంద్ర సూర్యగ్రహణములు త్రివిధకాలములు దిశలు నాదబిందుకళలు ఆకాశము జీవ నిర్జీవములు మొదలైనవిగాదు.

సీ॥ కర్తృత్వ భోక్తృత్వ స్మర్తృత్వ మంత్రత్వ । ములు కేవలాత్మకుగలుగ వెపుడు ।
జ్ఞాతృత్వ శ్రోతృత్వ ఘ్రాతృత్వ వక్తృత్వ । ములు కేవలాత్మకుగలుగ వెపుడు ।
ధ్యాతృత్వ వేత్తృత్వ ధాతృత్వ పాత్రత్వ । ములు కేవలాత్మకుగలుగ వెపుడు ।
శతృత్వ మిత్రత్వ జైత్రత్వ భేత్తృత్వ । ములు కేవలాత్మకుగలుగ వెపుడు ।
గీ॥ గోత్రసూత్రాపవిత్రపవిత్రగాత్ర । ములునునిజ కేవలాత్మకుగలుగ వెపుడు ।
రమ్యగుణధామభద్రాద్రిరామపరశు । రామనరసింహ్వదాససంరక్షితాంహ్వ॥

* భావార్థము. *

౧౦౧ * కేవలాత్మకు కర్తృత్వము భోక్తృత్వము స్మర్తృత్వము మంత్రత్వము జ్ఞాతృత్వము శ్రోతృత్వము ఘ్రాతృత్వము వక్తృత్వము ధ్యాతృత్వము వేత్తృత్వము ధాతృత్వము పాత్రత్వము శతృత్వము మిత్రత్వము జైత్రత్వము గోత్ర సూత్రములు అపవిత్ర పవిత్ర గాత్రములు మొదలైనవిలేవు.

సీ॥ దయభయధైర్యశ్రద్ధాలజ్జశమదమ । దర్పహంకారేచ్ఛదంభదైన్య ।
మదలోభమోహకామక్రోధమత్సర । సుఖదుఃఖక్షయవృద్ధిక్షుత్పిపాస ।
సంశయనిశ్చయసంకల్పవికల్ప । కంపనాకుంచనగమనచలన ।
శ్వాసనిశ్వాస విసర్గవ్యాపకరాగ । ద్వేషకుటిలగర్వవేషభాష ।
గీ॥ వినయమానాభిమానాదివిషయసంఘ । ములునునిజ కేవలాత్మకుగలుగ వెపుడు
రమ్యగుణధామభద్రాద్రిరామపరశు । రామనరశింహ్వదాస సంరక్షితాంహ్వ॥

౧౦౨ * దయయు భయము ధైర్యము శ్రద్ధయు లజ్జ శమము దమము దర్పము అహంకారము ఇచ్ఛయు దంభము దైన్యము మదము లోభము మోహము కామము క్రోధము మత్సరము సుఖము దుఃఖము క్షయము వృద్ధియు క్షుత్తుయు పిపాసయు సం

* భావార్థము. *

శయము నిశ్చయము సంకల్పము వికల్పము కంపనము అకుంచనము గమనము చలనము శ్వాసము నిశ్వాసము విసర్గము వ్యాపకము రాగము ద్వేషము కుటిలము గర్వము వేషము భాషయు వినయము మానము అభిమానము మొదలైనవిషయసంఘములు కేవలాత్మకు లేవని యెరుగుము.

* దత్తయోగీంద్రశతకము *

* కామప్రశంస *

సీ॥ పరగనజ్ఞానంబుపాదియైవిలసిల్లు । ఘనమోహబీజసంజనితమగుచు ।
ప్రీతినీరంబున పెంపార బెరుగును । మొదలసూయాపర్ణములదనర్చు ।
అభిమానమేస్కంధమైయొప్పుచుండును । శోకశాఖాచయస్తోకమగుచు ।
యోచించుటలుదానికుపశాఖలైయొప్పు ॥ ప్రారబ్ధమేచరసాలయగును ।
గీ॥ అమితతృష్ణాలతాలోలమైనకామ । తరువునిష్కామశరమునసరకవలయు ।
చిరశుభాకారమోక్షలక్ష్మీవిహార । సాంద్రరుచిధుర్య దత్తయోగీంద్రవర్యా॥

* అరిషడ్వర్గం *

సీ॥ కాముండుత్రిభువన ఖ్యాతుండురతివాని । పెండ్లాముక్రోధుడుభేద్యబాహు ।
దత్పత్నిహింసయుదనరమోహుడు రాజు । పరగనాతనియాలుపాపచింత ।
అరయలోభుడుఘనుండాతనిసతితృష్ణ । మదుడువిక్రముడాత్మమగునగర్వ ।
మగుమత్సరుండతనిమహిషీలలామంబు। చలముయీషడ్వర్గజాడలిట్లు ।
గీ॥ యెరిగివీరలతోపొందుమరుగపలదు । వీరిగెలిచినవాడెపోవీరవరుడు।
చిరశుభాకారమోక్షలక్ష్మీవిహార । సాంద్రరుచిధుర్యదత్తయోగీంద్రవర్యా॥

——(* శ్రీ శివరామదీక్షితీయమను,బృహద్వాశిష్ఠం *)——

(అచలబోధసిద్ధాంతం)

* మహావాక్యోపదేశప్రకరణం. *

(బట్టబయలులక్షణము)

వృత్తబట్ట బయలుకు । ప్రత్యగాత్మ లేడు । ప్రాజ్ఞుడు లేడు । తైజసుడు లేడు విశ్వుడులేడు । యీవృత్తబట్టబయలుకు । తుర్యావస్త లేదు । సుషుప్త్యావస్త లేదు। స్వప్నావస్త లేదు । జాగ్రదావస్త లేదు । యీవృత్తబట్టబయలుకు మహాకారణ

Dr K Dayanandaswamy eBooks

దేహంలేదు। కారణ దేహంలేదు। సూక్ష్మ దేహంలేదు। స్థూల దేహంలేదు। యీ మూర్తిబట్టబయలుకు। అవస్థవాసులు లేవు। అవస్థలులేవు। శరీరాలు లేవు। మూడు నాలుగు పన్నెండు యేమీలేవు।

* మొ గ ల క్ష ణ ము. *

హిరణ్మయకోశమన్న మొరకె। మనోమయకోశమన్న మొరకె।
ఆనందమయకోశమన్న మొరకె। ప్రాణమయకోశమన్న మొరకె।
విజ్ఞానమయకోశమన్న మొరకె। అన్నమయకోశమన్న మొరకె।
యీ మూర్తి బట్టబయలుకు ఆరు యేమీలేదు। ప్రపంచం యెన్నడూలేదు।

* బో ధ ల క్ష ణ ము. *

"యీ మూర్తిబట్టబయలుకు యేమీలేదు"। యిదేగురువాక్యం। యిదిగాక। జ్ఞానం యొక్క ఆశవున్న। కర్మంయొక్క ఆశవున్న।ఆడవి మార్గంలో కలసికుక్కలవలె రాను పోను। భ్రమవిస్తారం పుట్టుచావదు। యీరెండు యేమీలేదు। మాయ పుట్టనేలేదు। ప్రపంచానికి మూలంయేమీ లేదు। "యీ మూర్తిబట్టబయలుకు యేమీలేదు"। ద్వాదశాక్షరి పరమాత్మ। శరీరంలోలేదు। శరీరంలేదు। రెండో ప్రకారం కాదుగనుక। "యీమూర్తి బట్టబయలుకు యేమీలేదు"।యీపన్నెండు యీ మూర్తిబట్టబయలువల్ల నుపుట్టింది యేమీలేదు।యీమూర్తిబట్టబయలుకుజ్ఞానం లేదు। అజ్ఞానంలేదు। యీమూర్తిబట్టబయలుకు అహంకారంయెన్నడులేదు।గనుక లేనిమాయ యీమొదక। యీమొదక లేని చైతన్యస్వరూపిణి। లేనిమాయను లేదనికన్నవారికి।యీమూర్తిబట్టబయలు। పుట్టనిచావనిది।యీమూర్తిబట్టబయలు యిది। శరీరాకారం యెన్నడుకాలేదు। వెనకటికి కాలేదు। యిప్పుడుకాలేదు। ముందరకాబోదు। సార్వకాలం। రెండోప్రకారంగాక వొక్కతీరుగానేవున్నది ప్రపంచానకు। యీమూర్తిబట్టబయలు। కారణంకాదు। తానే పుట్టనిచావనిది। ప్రపంచాన్ని యేలాగుపుట్టించె। ప్రపంచంయొక్కజోలే లేదు।

* అ సం ప్ర దా య ల క్ష ణ ము *

పుట్టనిప్రపంచాన్ని వున్నదనేటందుకు।

Dr K Dayanandaswamy eBooks

౧ విద్వాంసులకు । ౩ జడలు పెంచిన యోగీశ్వర్లకు ।

౨ విచారించనిసన్యాసులకు ౪ అహంకారులైనజ్ఞానులకు।శిగ్గుకాదేమొ పుట్టని మాయను । వున్నదనిఅనుకున్నవాడే । గురుసాంప్రదాయ రహితుడు । వాడేఅసంస్కారి । వాడే గురుమూలంగా వేదశాస్త్రాలు విచారించనివాడు । "యీవుత్తబట్టబయలు యేమీలేదు" అనిగురువాక్యం చెప్పుకోలేదు । ద్వాదశాక్షరిగురువాక్యం । యీవాక్యంసార్వకాలం స్మరిస్తు వుండవలెను । యీవుత్తబట్టబయలే నిరంజనం । అంజనం అంటె లేని అహంకారం । యెరుకే । జ్ఞప్తి । జ్ఞానం । అని ప్రపంచంలో । అనుకున్నారు । యీవుత్త బట్టబయలుకు యెన్నడు లేదు । ప్రపంచం లేదుగనుక । యీవుత్తబట్టబయలుమాత్రమేవున్నది । వుత్తబట్టబయలు । చొరదు । వెళ్లదు । మనుష్యాకారం యెన్నడుకాలేదు । యీవుత్తబట్టబయలు చెడి । శరీరాకారంయెన్నడుకాలేదు । యిప్పుడు కాలేదు । ముందర కాబోదు । సార్వకాలం రెండోప్రకారంగాక । వాక్కుతీరుగానే వున్నది। యీవుత్తబట్టబయలే నిరంజనం । జ్ఞప్తిలేని నిషేదంగనుక । జ్ఞానంజోలే కూడదు । వుత్తబట్టబయలుగనుక ।

శ్లో॥ సర్వశూన్యంమయారూపం । జన్మశూన్యంస్వభావతః ।
జన్మభావేనమృత్యుశ్చ । పరిపూర్ణంస్వభావతః॥

యీవుత్తబట్టబయలుపరిపూర్ణం

యీవుత్తబట్టబయలువలన పుట్టనిప్రపంచాన్ని యీలాగువున్నదందు।వున్నదంటె । అంతకంటెఅబద్ధంలేదు । ఆవర్తమానమేకూడదు ।ప్రపంచాన్నివున్నది అని అనుకోరాదు । యీవుత్తబట్టబయలే సార్వకాలంవున్నది ।

శృతి॥ "ఏనంపరమాత్మానం"

శ్లో॥ నైనంచిన్దంతిశస్త్రాణి । నైనందహతిపావకః ।
నచైనంక్లేదయంత్యాపో । నశోషయతిమారుతః॥

శ్లో॥ అచ్ఛేద్యోయమదాహ్యోయ । మక్లేద్యోశోష్యఏవచ ।
నిత్యఃస్సర్వగతస్థాణు । రచలోయంసనాతనః॥

యీవుత్తబట్టబయలే నిశ్చయం । చైతన్యం । నిషేదంకనుక । జ్ఞప్తిలేని మాయగనుక । లేనిప్రపంచం లేదనిదృఢంవుంటెసరి ।

Dr K Dayanandaswamy eBooks

* బ య లు ల క్ష ణ ము *

యీ పుత్తబట్టబయలు। వొక్కటీరుగానే వున్నది। యీ పుత్తబట్టబయలుతప్ప విడిచి రెండోదియేమిన్నీ లేదు। లేనియొరుకే ప్రపంచం। ప్రపంచమే లేనియొరుక। యీపుత్తబట్టబయలేవున్నాది।యీపుత్తబట్టబయలే నిర్వికారం।యీపుత్త బట్టబయలేనిర్గుణం। యీపుత్తబట్టబయలే నిరాకారం। యీపుత్త బట్టబయలులో పిండాకారం లేదు। బ్రహ్మాండాకారంలేదు। యీపుత్త బట్టబయలే వున్నాది। యీయొరుకే లేనిమాయ। యీయొరుకే లేనిప్రపంచం। లేనిమాయయీయొరుకే లేనిమాయయీఅహంకారం। లేనిమాయ లేనే లేదు। లేనిమనసు లేనే లేదు। యీపుత్త బట్టబయలుకు ప్రపంచానకు। కొంచం అయినా సంబంధం లేదు। యీపుత్తబట్టబయలు రెండోప్రకారంకాదు। యెన్నడు కాలేదు।మునుపు కాలేదు। యిప్పుడుకా లేదు। ముందర కాబోదు। సార్వకాలం వొక్కటీరుగానే వున్నది। యీపుత్తబట్టబయలే పుట్టనిచావనిపరమాత్మ। నిరంజనుడు।పురుషోత్తముడు। యీపుత్తబట్టబయలుకు। రాకడాలేదు।పోకడాలేదు।అచలంగనుక "సచ్చిదానందస్వరూపిణి। శక్తి శ్రీపురుషశ్చ"। పరమాత్మవలన పుట్టనిప్రపంచాన్ని యేమనివ్రాయ। యీపుత్తబట్టబయలువలన వొక్కటిఅయినా పుట్టనే లేదు। పుట్టింది యేమిన్నీ లేదు। యేది పుత్తబట్టబయలు। యేదిమాదినా అదె। యేదిమాట్లాడినాఅదె। పుత్తబట్టబయలుమాట్లాడదు।పూరికెవుండదు।యీపుత్తబట్టబయలుకు। సమరసాదిద్వంద్వాలు। ప్రాప్తమే లేదు। గనుక।నిషేధించవని లేదు। సార్వకాలం। వుత్పత్తి స్థితిలయాలకు। కర్తముందే లేదు।యిప్పుడు లేదు। ముందర లేదు।

* భ్రాం తి ల క్ష ణ ము *

యీపుత్తబట్టబయలుకు జ్ఞానమున్ను। కర్మమున్ను శూన్యమేగనుక।భ్రాంచెయ్యటం లేదు। కర్మాలేదుగనుక। పరిపూర్ణస్వభావం।యీపుత్తబట్టబయలువలన। అహంకారంపుట్టనే లేదు। గనుక।భ్రాంతియెవ్వరికి। యీపుత్తబట్టబయలుకు భ్రాంతియెన్నడూ లేదు। ప్రపంచం పుట్టనే లేదు। పరమాత్మకు జ్ఞానమున్ను శూన్యమే। కర్మమున్ను శూన్యమే। సార్వకాలము వొక్కటీరుగానె

Dr K Dayanandaswamy eBooks

వున్నది। ప్రపంచంపుట్టనేలేదుగనుక। మాయయెటువంటిదో।అటువంటివాడే యీశ్వరుడు। యీశ్వరుడే జీవుడు। జీవుడే అహంకారమువు। అహంకారమే జ్ఞానమువు। జ్ఞానమేబుద్ధియువు। లేనిమనస్సే జ్ఞప్తిఅవు। చిత్తేచిత్తమువు। అంతఃకరణమన్నా యెరుకెఅన్నారు। యీవృత్తి బట్టబయతే అమృతం।అమృతమంటె మరణంలేనిది। యీవృత్తిబట్టబయలు।పుట్టనిచావనిపరిపూర్ణం।యీవృత్తిబట్టబయలు।పంది ఆకారం। గాడిదె ఆకారం। కుక్క ఆకారం। మనిషి ఆకారం। యెన్నడుకాలేదు। ప్రపంచంపుట్టనేలేదు। గనుక। మూఢులకు। వుత్పత్తిస్థితిలయాలకు మూలంవున్నదని భ్రాంతికద్దు। యీవృత్తిబట్టబయలేపరబ్రహ్మా యెసగదు। పరబ్రహ్మముకు। మొదలులేదు। మధ్యాలేదు। కొనాలేదు। యీవృత్తిబట్టబయలుకు। జన్మములేదు। యిప్పుడులేదు। ముందరపుట్టబోదు। యీవృత్తిబట్టబయలుకు జ్ఞానంయేమీలేదు। కర్మాలుయేమీలేవు। కర్తలేదుగనుక సువర్ణం। అలంకారంజయినట్టుకాలేదు। యీవృత్తిబట్టబయలుకు। నిరంజనమనేసాజ్ఞ। జ్ఞానమని। ప్రసిద్ధిమాత్రమే। నేతిబీరకాయఅంటే। నెయ్యికారిందే జ్ఞప్తిలేంది। అబద్ధం। యీవృత్తిబట్టబయలు యేమీలేదు। అని నిబంధన వున్నదన్న నిషేధం గనుక। యీవృత్తిబట్టబయలుకు। జన్మంయెన్నడులేదు।ప్రత్యగాత్మఅన్నాజీవుడే। జీవుడు వున్నాడని అనరాదు। పరిపూర్ణంవలనపుట్టనేలేదు। గనుక సమస్తశాస్త్రాలలోజీవుడులేడని వుండనేవున్నది। పాపాత్ములు శరీరంలో జీవుడు వున్నాడని। అనుకొనిరా।వాకేమిక్కిలి గురుమూలంగా వేదశాస్త్రాలు విచారించనివారు। విచారిస్తే నిబంధనలేదు। యీవృత్తి బట్టబయలుకు జీవుడు లేడు। జగత్తులేదు। పుట్టనేలేదు। గనుక। యీవృత్తిబట్టబయలువలనవొకటి అయినా।పుట్టనేలేదు।గనుక పుట్టింది యేమీలేదు।జ్ఞానభ్రాంతి।కర్మభ్రాంతి। అంతాఅనుభవమే। మూలంలేనియీగుతెరిగేశరీరం।వున్నంతసేపుఅనుభవం యీగుతెరిగేశరీరంయేమీలేదు। అనియెప్పుడువింటే అప్పుడు పుట్టనిచావని అచలం స్వతః సిద్ధమై వున్నది। గనుక। మూలంలేని యీగుతెరిగే శరీరం చాత। సాధ్యంకాదు+స్వతఃసిద్ధమై అచలమేవున్నది। యీఆవరణం లేకుంటే పుట్టనిచావని అచలమేవున్నది। మూలంలేని యీగుతెరిగేశరీరం। విడిపించే।

Dr K Dayanandaswamy eBooks

గురువుండెనా। అతిసులభం। మూలం లేని యీగుర్తెరిగేశరీరం చేసిన పుస్త
కాలువిని నమ్మేనా। దీనివంటిచంచలుడై। కొంతసే వుండి। కొంతసేపు లేక
మళ్లావుండి। మళ్లా లేక। యీప్రకారాన। చంచలం లేనే లేదని। నేనే అచలం
అనుకొని। నిద్రబోతే తాను చేసిన పుస్తకాలతో కూడా। మునిగి లేచెనా।
మళ్లామునుపటివలెనే। సకలమైనభ్రమలచేత వుండి। భ్రాంతితీరక। దరి దొరకక
క్లేశపడుచ్చాడు।

* బోధలక్షణము. *

అందుకే। యేగురువునుఅంటే। ఆగురువునునమ్మక। మూలంలేని యీగుర్తెరిగే
శరీరంఅనె। ఆవరణంలేని వార్నిగాజూచి। వారిముచ్చటవిని వారినడకలుజూచి
వారిదగ్గరవున్న శిష్యులజూచి। ఆశిష్యులు శాంతిచాత వున్నారో। మూలం లేని
యీగుర్తెరిగేశరీరంఅయివున్నారో। శరీరంలేకవున్నారో। వారిజాడకనుక్కొని
వారిజాడ చెప్పకపోయిరా। మీరు మెవ్వరు। అనిఅడిగి। వారిజాడచెప్పితే। వారి
వద్దికిపోయిచూస్తె। మూలంలేని యీగుర్తెరిగేశరీరం చేసిన శంకర భాష్యం।
నమ్మియున్నారో। యితరభాష్యం నమ్మియున్నారో। యేదైనా మతగ్రంథం
నమ్మియున్నారో। శాస్త్రవాసనలేక। యితర వాసనచేత వున్నారో। వారిని
భూమండలమందు। మూలంలేని యీగుర్తెరిగేశరీరంలేని। అచల స్వరూపులు
వున్నారప। వారిఆచారంయేమి। వారిశాస్త్రాలు యేమి। వారురారా। పోరా।
వారిజాడయేలాగు। వారుపుట్టినారాలేదా। వారికిచావువున్నదాలేదా। వారికి
కులగోత్రాలు వున్నవా లేవా। వారు యేలాగుపుట్టిరి। వారికి వేదశాస్త్రాలు
ప్రమాణమా। అప్రమాణమా। వారికి తల్లి। దండ్రి। భార్య। బిడ్డలు। కొడు
కులు। వున్నారాలేదా। వారిమూలంయేమి। అచలంయేలాగు। వారుయెవ్వరో
కాని। వారిమూలంనాకు తెలియదు। పుట్టని చావని అచలమే వున్నదని చెప్పి।
యేమిలేకపోయిరి। యేమనిఅడుగుదామంటే। యెక్కడ చూచినా అచలమే
వున్నది। మొదలులేదు। కొనాలేదు। మూలంలేనియీగుర్తెరిగేశరీరం యేమీ
లేదు। సముద్రములో వాడమునిగినట్లు। భూమండలంమునిగిపాయనా। దానితో
గూడా యేశాస్త్రం యేమిలేకపాయె। యేమిఆశ్చర్యం। కలలో దేహంవలెనే
"మూలంలేనియీగుర్తెరిగేశరీరం యేమీలేదు"। అందుకేయీగుర్తెరిగేశరీరం।

Dr K Dayanandaswamy eBooks

మూలం లేది । కలలో యేమగ యెక్కడనుంచి వచ్చెనో । యెక్కడ పాయెనో । అలాగే యీగుర్తెరిగేశరీరం యెక్కడనుంచివచ్చింది । యెక్కడపాయను । చూస్తే అచలమె । యీగుర్తెరిగేశరీరం యేమీలేదు । అందుకేఅచలానకు। శరీరం లేకుండగానె అచలం । అందుకేపుట్టనిచావనిది । అందుకేమూలంలేనియీగుర్తెరిగేశరీరానకు సకలభ్రమలు। అందుకేఅచలం।యిదిగాక। యేసిద్ధాంతం నమ్మినా । రాకడ పోకడ తప్పదు । అందుకేభ్రాంతిలేనివారికి దొరికేది కఠినం । మూలంలేనియీగుర్తెరిగేశరీరం వున్నదని చెప్పినాలేదు । లేదుఅని చెప్పినా । యేభ్రాంతిపోదు । యిటువంటి సాంప్రదాయం దొరికెనా । వొక్కటి అయినా । భ్రాంతివుండదు । మూలంలేనియీగుర్తెరిగేశరీరం చెప్పినమాట వొక్కటివిన్నామునుపటివలెనే। సకలనిశ్చయాలు। సకలసంశయాలు వుండిబాధిస్తువుంచుంది।ఆవరణంలేనిగురువు ఆయెనా । ఆవరణంలేకుండాచేస్తాడు । వినేవారిది భ్రాంతిరహితం కాకుంటే । చెప్పేవారిదేజాడ్యం । యీవుపదేశం మునుపు యెవ్వరిదగ్గర తెలుసుకోక । తనదగ్గరకు వచ్చినవారికి చెప్పితే । శీఘ్రంగా అంటుచుంది । శాస్త్ర వాసనగల శిష్యుడాయనా । మూలంలేనియీగుర్తెరిగేశరీరంచేసిన । శాస్త్రాలలో వున్నట్టు చెప్పేది । యీగుర్తెరిగే శరీరం । మునుపు తాను యేలాగు చెడకుండ చేసుకున్నాడో । అలాగుచెప్పేది । వచ్చినవారి అభిప్రాయంకొద్ది చెప్పేది । యీ రాజమార్గంచెప్పితె జనవిరోధం । మూలంలేనియీగుర్తెరిగే శరీరం।చేసినట్టు చెప్పితే నావాడేలనిసంతోషం ।జనరంజకం।అందుకే" శ్లో॥ సత్యంజనవిరోధాయ। అసత్యంజనరంజకం । ఆసనేసువిక్రంతి । దధిక్షీరేగృహేగృహే ॥ అని వున్నది

* మ తా ల ల క్ష ణ ము. *

మూలంలేనియీగుర్తెరిగేశరీరం ।తనకు తనవంటివారికేసమాధానంఅయ్యేట్టు । నానామతాలు । అనేక శృతులు । అనేక శాస్త్రాలు ।అనేక భాష్యాలు । కొందరికి వొకరీతి । కొందరికి వొకరీతి । యెవ్వరిది వారికే దొడ్డది । అనిసమాధానంచేసి । తనకుమూలం తెలియకుండా । ఆచార్య స్వాములవారు అని పేరుపెట్టుకొని । కొన్ని రామానుజాచార్యులని పేరుపెట్టుకొని । మూలంలేని యీగుర్తెరిగేశరీరమే నాద్వితీయమన్నమతం కల్పించి । యిదేభాగవతసాంప్రదాయం

నాదిఅని।వొక భాష్యంకల్పించి। మూలంలేని యీగుర్రేరిగే శరీరం మ్లేచ్ఛరాలు
అని। మ్లేచ్ఛభాషచాత। మ్లేచ్ఛ శాస్త్రంచెప్పింది। యింతేకాని। పుట్టనిచావని
అచలం। శరీరంలేనిదిగనుక।యేశాస్త్రం చెప్పలేదు। శాస్త్రం చెప్పినవారికి।
చెప్పినట్టునడవకుంటె కోపం।నడవకున్నానరే నన్ను విడువకున్నానరే।నావాడే।
అనిసంతోషం।నాకుమూలంలేదని। యెవ్వరంమరో। అనియింత విస్తారంచేసి
చేతపట్టుకొనియీలాగువున్నాగాని।మూలంలేని యీగుర్రెరిగేశరీర మేతప్పున।
అచలంవున్నదిఅని విని।బయటపడెనాస్ళిల్లోనుంచి చేపపడిచచ్చినట్టే।

* ఇతి శ్రీశివరామదీక్షిత ప్రభావే వేదాంతవిచారణే ఉత్తరభాగే *

(మహావాక్య స్వప్రకాశప్రకరణం ద్వితీయోధ్యాయః)

* జ్ఞా న వా శి ష్ట రా మా య ణ ము *

గీ॥ వస్తువస్తువనడుమ కేవలముబయలు। గలిగియుండియునేరికిగానరాక।
తెలివియునుజాడ్యమును లేక వెలుగు నెద్ది।అట్టిరూపంబు దెలియుమో అనఘ చరిత

మ॥ వెలియున్ లోననుక్రిందుమీదుదిశలు న్విస్వోధియున్ జేతనం।
బులుజాడ్యంబునవస్తువస్తుకలనంబుంబొందకాభాసమై।
కలిమిన్ లేమిని శాంతమైపరమమై కళ్యాణమై నిత్యమై।
యలరారున్ రఘునాథయిటిదివి శేషాసంగమంబెప్పుడున్॥

కం॥ అంబరమునమునిగినకుం * భంబుగతిన్ లోనువెలిని * పరిశూన్యంబై।
యంబుధిలోమునిగినకుం * భంబుగతిన్ లోనువెలిని * పరిపూర్ణంబై॥

కం॥ బయలెట్లుగాదుబ్రహ్మము * బయలచలమగుచునుండు*పరిపూర్ణంబై।
బయలంనుబుట్టు సర్వము * బయలందునతిరిగియణగి * భావింపదగున్॥

Dr K Dayanandaswamy eBooks

* లఘువాసిష్టం *

శ్లో॥ దివిభూమౌతథాకాశే । బహిరంతశ్చమేవిభుః ।
యోవిభాత్యవిభాసాత్మా । తస్మైసర్వాత్మనేనమః ॥౧॥

శ్లో॥ దిక్కాలాద్యనవచ్ఛిన్నా।నంతచిన్మాత్రమూర్తయే ।
స్వానుభూత్యైకసారాయ । నమఃశాంతాయతేజసే॥౨॥

శ్లో॥ అహంబద్ధోవిముక్తస్య । ఇతియస్యాస్తినిశ్చయః।
నాత్యంతమజ్ఞోనోతజ్జ్ఞః। సోస్మిన్ శాస్త్రాధికారవాన్॥౩॥

శ్లో॥ యావన్నానుగ్రహఃసాక్షా । జ్జాయతేపరమేశ్వరాత్ ।
తావన్నసద్గురుఃకశ్చి । త్సచ్ఛాస్త్రమపినోలభేత్ ॥౪॥

శ్లో॥ మహానుభావాత్సంపర్కా । త్సంసారార్ణవలంఘనే ।
యుక్తిఃసంప్రాప్యతేరామ । దృఢానౌరివనావికాత్ ॥౫॥

శ్లో॥ సంసారదీర్ఘరోగస్య । సువిచారోమహౌషధం ।
కోహంకస్యచసంసారో । వివేకేనవిలీయతే॥౬॥

శ్లో॥ యస్మిన్దేశేమరోతజ్జ్ఞః । నాస్తిసజ్జనపాదపః ।
సబాహ్యాశీతలచ్ఛాయో । నతత్రదివసంవ్రసేత్ ॥౭॥

శ్లో॥ సదాసంతోభిగంతవ్య । యద్యప్యుపదిశంతిన ।
యాహిస్వైరకథాస్తేషా । ముపదేశభవంతితాః॥౮॥

శ్లో॥ శూన్యమాపూర్ణతామేతి । మృత్యురప్యమృతాయతే ।
ఆపత్సంపత్తివాభాతి । విద్వజ్జనసమాగమాత్ ॥౯॥

శ్లో॥ జ్ఞానినామపిచిత్తంచే । త్కేవలాత్మసుఖోద్యతం ।
సత్వాసంసారదుఃఖార్తా।క్వయాతిశరణంతదా॥౧౦॥

Dr K Dayanandaswamy eBooks

శ్లో॥ తజ్ఞానంసచశాస్త్రార్థం । శుద్ధిఃజ్ఞానమఖండితం ।
సచ్ఛిష్యాయవిరక్తాయ । సాధుర్యదుపదిశ్యతే॥౧౧॥

శ్లో॥ ఉపదేశక్రమోరామ । వ్యవస్థామాత్రపాలనం ।
జ్ఞప్తిస్తుకారణఃశిద్ధః । శిష్యప్రాజ్ఞైవకేవలం॥౧౨॥

శ్లో॥ నశాస్త్రైర్నాపిగురుణా । దృశ్యతేపరమేశ్వరః ।
దృశ్యతేస్వాత్మనైవాత్మా । స్వయాసత్వస్థయాధియా॥౧౩॥

శ్లో॥ సర్వేవహికళాజంతో । రసభ్యాసేనశ్యతి ।
ఏవైజ్ఞానకళాత్యంతః । సకృజ్జాతాపివర్ధతే॥౧౪॥

శ్లో॥ స్వకంఠేపస్థితంవస్తు । యథానప్రాప్యతేభ్రమాత్ ।
భ్రమాంతేప్రాప్యతేతద్వ । దాత్మాపిగురువాక్యతః॥౧౫॥

శ్లో॥ స్వస్వరూపమజానన్నో । జనోయంద్వైవవర్జితః ।
విషయేపిసుఖంవేత్తి । పశ్చాత్తాకేవిషాన్నవత్ ॥౧౬॥

శ్లో॥ బుధ్యాప్యాద్యంతవైరస్య । స్వపదార్థేషుమూఢధీః ।
బధ్నాతివాసనాభూయో । నరోనాసౌసగార్దభః॥౧౭॥

శ్లో॥ యత్కించిదపిసంకల్ప్య । నరోదుఃఖేనిమజ్జతి ।
నకించిదపిసంకల్పా । త్సుఖమక్షయ్యమశ్నుతే॥౧౮॥

శ్లో॥ యథాస్వప్నముహూర్తేస్య । సంవత్సరశతంభ్రమః ।
తథామాయావిలాసోయం । జాయతేజాగ్రతిభ్రమాత్ ॥౧౯॥

శ్లో॥ యోంతఃశీతలయాబుద్ధ్యా । రాగద్వేషవిముక్తయా ।
సాక్షివత్పశ్యతీదంహి । జీవితంతస్యశోభతే॥౨౦॥

శ్లో॥ హృదయాకాశమాత్రస్య । వినాశేదేహనాశతః ।
వ్యర్థంభూతానిశోచంతి । నష్టాఆత్మేతిశంకయా ॥౨౧॥

Dr K Dayanandaswamy eBooks

శ్లో॥ ఘటాదిషుప్రనష్టేషు । యథాకాశమఖండితం ।
తథాదేహేషునష్టేషు । దేహీనిత్యమలేపకం॥౨౨॥

శ్లో॥ జాయతేమ్రియతేనైవ । క్వచిదాత్మాకదాచన ।
జగద్వివర్తరూపేణ । కేవలంబ్రహ్మజృంభతే॥౨3॥

శ్లో॥ ఆకాశాదపివిస్తీర్ణః । శుద్ధఃసూక్ష్మోఽవ్యయఃశివః ।
యఆత్మాసకథంరామ । జాయతేమ్రియతేథవా॥౨౪॥

శ్లో॥ సర్వమేకమిదంశాంత । మాదిమధ్యాంతవర్జితం ।
భావాభావవినిర్ముక్త । మితిమత్వాసుఖీభవ॥౨౫॥

శ్లో॥ వరంశరావహస్తస్య । చాండాలాగారవీథిషు ।
భిక్షార్థమటనంరామ । మౌర్ఖ్యోపహతజీవితం॥౨౬॥

శ్లో॥ నవ్యాధిర్నవిషంరామ । తథాన్యదపిభూతలే ।
దుఃఖాయస్వశరీరస్థం । మౌర్ఖ్యమేతద్యథానృణాం॥౨౭॥

* ఇతి శ్రీలఘువాశిష్ఠే ప్రథమప్రకరణం *

శ్లో॥ సంయమాత్మనసంశాంతి । ర్భేతిసంసారవిభ్రమః ।
మందరస్పందతాంయాంతి । తథాక్షీరమహార్ణవః॥౧॥

శ్లో॥ చిత్తోన్మేషనిమేషాభ్యాం । సంసారస్యోదయక్షయా ।
వాసనాప్రాణసంరోధా । దనిమేషంమనఃకురు॥౨॥

శ్లో॥ అహంహిసువికల్పోత్థ । స్వవికల్పపరిక్షయా ।
క్షీయ్యతేదగ్ధసంసారే । నిఃసారఇతినిశ్చయః॥3॥

శ్లో॥ పరిజ్ఞానేనసర్పత్వం । చిత్రసర్పేనశ్యతి ।
యథాతథైవసంసారే । స్థితఏవోపశామ్యతి॥౪॥

శ్లో॥ ఈదృశీరామమాయేతి । యాస్వనాశేనహ[illegible] ।
నలభ్యతేస్వభావోఽస్య । ప్రేక్షమాణైవనశ్య[illegible]

Dr K Dayanandaswamy eBooks

శ్లో॥ పుంసోనిజమనోమోహః । కల్పితోనల్పదుఃఖదః ।
తస్మాత్సంసారభావోయం । విచారేణైవలియ్యతే॥౬॥

శ్లో॥ యదిదందృశ్యతేకించి । త్తంనాస్తికిమపిస్ఫుటం ।
యథాగంధర్వనగరే । యథావారిమరుస్థలే॥౭॥

శ్లో॥ అహోనుచిత్రంమాయేయం । తాతవిశ్వవిమోహిని ।
సర్వాంగప్రోతమప్యాత్మా । తథాత్మానంనపశ్యతి॥౮॥

శ్లో॥ యత్తునోదృశ్యతేకించి । దంతస్థంచాపికించన ।
అవినాశపదస్తీహ । తత్సదాతంనకథ్యతే॥౯॥

శ్లో॥ స్వజ్ఞానదర్పణేస్ఫారే । సమస్తావస్తుదృష్టయః ।
ఇమాస్తాఃప్రతిబింబంతు । సరసీవతటద్రుమాః॥౧౦॥

శ్లో॥ సకశ్చిత్స్పందమాత్రాత్మా । సమ్యగ్దృష్ట్యైవలియ్యతే ।
ఉదయేత్యసమ్యగ్దృష్ట్యాచ । రజ్వాంసర్పభ్రమోయథా॥౧౧॥

శ్లో॥ మనఃసంపద్యతేతస్మా । న్మహతఃపరమాత్మనః ।
స్వస్థిరాదస్థిరాకారం । తరంగాఇవసాగరే॥౧౨॥

శ్లో॥ యత్స్వయంస్వైరమేవాయం । సంకల్పంయాతినిత్యశః ।
తేనేయమింద్రజాలశ్రీ । ర్జాగృతిప్రతితన్యతే॥౧౩॥

శ్లో॥ యథాబాలస్యవేతాళో । మృత్యుపర్యంతదుఃఖదః ।
అసదేవసదాకారో । తథామూఢమతేర్జగత్॥౧౪॥

శ్లో॥ యథాజ్ఞస్యపురాగార । నగరానాదిగోచరా ।
యేయందృశ్యదృగేవాస్తి । నత్వనాపరమార్థకృత్॥౧౫॥

శ్లో॥ అజ్ఞస్యదుఃఖౌఘమయం । జ్ఞస్యానందమయంజగత్ ।
అంధంభువనమంధస్య । ప్రకాశంతుసుచక్షుషా॥౧౬॥

Dr K Dayanandaswamy eBooks

శ్లో॥ యథావిశుద్ధఆకాశే। సహసైవాభ్రమండలే।
భూత్వావిలీయ్యతేతద్వ। దాత్మనీహాఖిలంజగత్ ॥౧౭॥

శ్లో॥ ఆదిత్యావ్యతిరేకేన। రశ్మయోయేనభావితాః।
ఆదిత్యాఏవతేతస్య। సర్వకల్పంచఉచ్యతే॥౧౮॥

శ్లో॥ తంతుమాత్రాభవత్యేవ। పటోయద్వద్విచారితా।
ఆత్మతన్మాత్రమేవేదం। తద్వద్విశ్వవిచారితం ॥౧౯॥

శ్లో॥ విశ్వంవిచీవిలాసోయం। చిత్సుధాబ్ధేసదంతిచ।
విలయంతేచతత్రైవ। మధ్యేకధమతన్మయ॥౨౦॥

శ్లో॥ యథానతోయతోభిన్నాః। ఫేనోర్మిహిమబుద్బదః।
ఆత్మతోపితథావిశ్వ। మభిన్నంవిద్ధిరాఘవ॥౨౧॥

శ్లో॥ మృదికుంభేజలేవీచిః। కనకేకటకంయథా।
ఆత్మన్యేవతథాభిన్నం। విశ్వమాత్రవినిర్గతం॥౨౨॥

శ్లో॥ ఆత్మాజ్ఞానాజ్జగద్భాతి। రాత్మజ్ఞానాన్నివర్తతే।
రజ్జ్వజ్ఞానాదహిభ్రాంతి। తజ్జ్ఞానాచ్చనివర్తతే॥౨౩॥

శ్లో॥ తథాదృశ్యాత్మనస్తస్య। విస్మృత్యేవస్థితింగతం।
నాన్యస్మాదాగతంరామ। జగద్రజ్జుభుజంగవత్ ॥౨౪॥

శ్లో॥ చిద్విలాసప్రపంచోయం। సఖేతేసుఃఖదఃకథం।
కిమింద్రవారుణీయాతి। కటుతాంసీతయాకుతః॥౨౫॥

శ్లో॥ స్వప్నేజాగృతిసద్రూపా। త్స్వప్నేజాగ్రత్యసద్వపుః।
మృతిర్జన్మనిసద్రూపా। మృతైర్జన్మన్యసన్మయం॥౨౬॥

శ్లో॥ ఏవంనసన్నాసదితి।। భ్రాంతిమాత్రవిజృంభితం।
అనుభూయతఏవాశు। కించిత్సర్వానుభూతితః॥౨౭॥

౨౦ శక్తిద్వయనిరాసకంచైవ శుద్ధనిర్గుణతత్త్వకం దాధాననేక సద్వృష్టాంతప్రకాశిక

* ఇతి శ్రీలఘువాశిష్ఠే ద్వితీయోధ్యాయః *



శ్లో॥ తత్త్వావబోధఏవైకః । సర్వాశాతృణపావకః ।
ప్రోక్తస్సమాధిశబ్దేన । నతుతూష్ణీమవస్థితిః॥౧॥

శ్లో॥ చిదాకారమిదంసర్వం । జగదిత్యేవభావయేత్ ।
యస్తిష్ఠత్యుపశాంత్యేథ। సబ్రంహ్మైకవచఃస్మృతః॥౨॥

శ్లో॥ సర్వాతీతపదాలంబీ । పూర్ణేందుశశిరాశయః ।
యస్తిష్ఠతిసదాయోగీ । సఏవపరమేశ్వరః॥౩॥

శ్లో॥ నోద్వేగీనచతుష్టాత్మా । సంసారేనావసీదతి।
బ్రంహోస్మ్యుపనిషదాంతత్వా । భావయేద్యాంతరాత్మనా॥౪॥

శ్లో॥ భ్రమంతోభుక్తిభాజోపి । ముక్తిభాజోనసంశయః ।
యథాపర్వతమాదిత్యం । నాశ్రయంతిమృగాద్విజాః॥౫॥

శ్లో॥ తస్మాద్బ్రహ్మవిదోదోషా । నాశ్రయంతికదాచన ।
అసంతఇవసంతోపి । కోపయంతిపరంనరాః॥౬॥

శ్లో॥ సపిఃపారససేపాకిం । లిప్యతేకరబద్ధద ।
విషయాజ్ఞస్పృశత్యేవ । తజ్జ్ఞంనస్పృశతిక్వచిత్ ॥౭॥

శ్లో॥ సత్వాప్యసర్పసర్పోద్ధ । యథాకంపంనముంచతి ।
విధ్వస్తాఖిలమోహోపి। మోహాకార్యంతథాత్మని॥౮॥

శ్లో॥ స్ఫటికఃప్రతిబింబేన । యథానాయాతిరంజనం ।
తజ్జ్ఞఃకర్మఫలేనాంతే । తథానాయాతిరంజనం॥౯॥

శ్లో॥ అంతర్ముఖతయాతిష్ఠన్ । బహిర్వృత్తిపరోపిసన్ ।
పరిశాంతతయానిత్యం । నిద్రానుఇవలక్ష్యతే॥౧౦॥

Dr K Dayanandaswamy eBooks

శ్లో॥ అద్వైతస్థైర్యమాయాతి । ద్వైతేచ ప్రశమంగతే ।
యోగినః కర్మకుర్వంతి । పశ్యతిస్వప్నవజ్జగత్ ॥౧౧॥

శ్లో॥ అద్వైతమమరణంవాస్తు । కల్పాంతనిచయేథవా ।
తస్యఃకలంకనాప్నోతి । హేమపంకగతంయథా॥౧౨॥

శ్లో॥ తనుసంత్యద్య వాకాశ్యాం । శ్వపచస్యగృహేథవా ।
జ్ఞానస్సంప్రాప్య సమయె । ముక్తోసౌనాత్రసంశయః॥౧౩॥

శ్లో॥ గోపదంపృథివీమేరు । స్థాణురాశాసముద్గతా ।
తృణంత్రిభువనంరామ । నైరాశ్యాలంకృతాకృతిః॥౧౪॥

శ్లో॥ అంతఃశూన్యోబహిఃశూన్యో। శూన్యకుంభ ఇవాంభరే ।
అంతఃపూర్ణోబహిఃపూర్ణో । పూర్ణకుంభమివాంభసి౧౫॥

శ్లో॥ ఈప్సితానీప్సితోవస్తు । యస్యాంతర్వర్తిదృష్టిషు ।
సుషుప్తవద్యశ్చరతి । సముక్తఇవతిష్ఠతే॥౧౬॥

శ్లో॥ నిర్గ్రంథిశాంతసందేహః । జీవన్ముక్తఃస్వభావతః ।
అనిర్వాణోపినిర్వాణే । చిత్రదీపఇవస్థితః॥౧౭॥

శ్లో॥ అహంకారమయీంత్యక్త్వా । వాసనాలీలయైవయా ।
తిష్ఠతిద్వేషసంత్యాగీ । సజీవన్ముక్తఉచ్యతే॥౧౮॥

శ్లో॥ దూరంముంచతిబాధుమంథమివయః। సంగాద్భుజంగాదివ ।
త్రాసంయోవిదధాతివేత్తిసదృశం । రోగంచభోగంచయః।
స్త్రీణాంయస్తృణవద్ఘృణాంప్రకురుతే । మిత్రేష్వమిత్రేష్వపి ।
స్వాత్తంయస్యసమంసమంగళమిహా । ముక్తాపిశర్మాశ్నుతే॥

శ్లో॥ హృదయాసంపరిత్యజ్య । సర్వదృశ్యంప్రశాంతధీః ।
వ్యోమసామ్యతరవ్యగ్రః । సముక్తఃపరమేశ్వరః॥౨౦॥

శ్లో॥ సమాధియశ్యకర్మాణి । మాకరోతుకరోతువా।
హృదయేనాస్తిసర్వాశో । ముక్తఏవోత్తమాశయః॥ ౨౧॥

శ్లో॥ అనాత్మన్యాత్మధీర్బంధ । స్తంనాశోమోక్షఉచ్యతే।
బంధమోక్షౌనవిద్యంతే । నిత్యముక్తస్యచాత్మనః॥ ౨౨॥

శ్లో॥ దృశ్యంనాస్తీతిబోధేన । మనసోదృశమార్జనం ।
సంపన్నంచేత్తదాత్పన్నా । పరానిర్వాణనివృతిః॥ ౦౩॥

శ్లో॥ నమోక్షోనభసంస్పృష్టా । నపాతాళేనభూతలే।
సర్వాశాసంక్షయశ్చేత । క్షయోమోక్షఇతిష్యతే॥ ౨౩॥

శ్లో॥ అనంతేచిద్ఘనానందే।నిర్వికల్పైకరూపిణీ ।
స్థితేద్వితియస్యాభావా ।త్కోబంధఃకశ్చముచ్యతే॥ ౨౪॥

శ్లో॥ తస్మాద్విలాసమాత్రేణ । మనసోబంధతాంగతే ।
మనఃప్రశమతేరామ।మోక్షఏవావశిష్యతే॥ ౨౬॥

* ఇతి శ్రీలఘువాశిష్ఠేతృతీయోధ్యాయః *

---

*కందార్ధము *

౩౬* దానముధర్మముసగుణ * ధ్యానముప్రతిమార్చనంబుతజ్జపతీర్ధ *స్నానములివిముక్తిదమని*మానవులోనరించబయలుమాటాడదేమీ * యెరుకేలేదు*మాటాడదేమీ * ఔనూకాదనకానీవనకానేననకొక*మేనైనతాగా కమితిమీరియున్నాది* మాటాడదేమీ*యెరుకేలేదు*మాటాడదేమీ॥

కం॥ పురుషోత్తముడనిప్రజలు * నరులోనరింపుదురు భువిని * నానాచోట్లన్।
ధరమొదలగుభూతములను * చిరుతశిశువులాడుకొనెడి * చేష్టలరీతిన్॥ ౧౦౪॥

Dr K Dayanandaswamy eBooks

* భద్రాద్రి రామ శతకము *

సీ॥ బాధితంబై నయీ ప్రకృతిద్వయము లేని । కేవలపరిపూర్ణ భావమునకు ।
స్థూలదేహము లేదు సూక్ష్మదేహము లేదు । కారణదేహసంఘటన లేదు ।
ఘనమహాకారణఘటము లేనే లేదు । లేదు జాగ్రదవస్థ లేదు లేదు ।
లేదు స్వప్నవస్థ లేదు నిద్రావస్థ । లేదు తుర్యావస్థ లేదు లేదు ।
గీ॥ సర్వమీశ్వరతనుచతుష్టయము లేదు । విశ్వతైజసప్రాజ్ఞాదివిభులు లేరు ।
రమ్యగుణధామ భద్రాద్రి రామ పరశు । రామనరసింహ్వదాసనంరక్షితాంహ్వ॥ ౯౧॥

* భావార్థము *

౯౧ * ప్రకృతిద్వయదోషరహితమైన పరిపూర్ణమునకు స్థూల సూక్ష్మ కారణ మహాకారణ దేహములును జాగ్రత స్వప్న సుషుప్తి తుర్యావస్థలును విరాడ్ధిరణ్యగర్భ అవ్యాకృత సర్వసాక్షియగు ఈశ్వరతనువులును విశ్వ తైజస ప్రాజ్ఞ ప్రత్యగాత్మాభిమానులును లేవని యెరుగవలెను.

సీ॥ సార్వకాలము చలించక నొక్కతీరుగా । పరిపూర్ణమయ్యున్న బట్టబయలు ।
పతిగాదు సతిగాదు రతిగాదు ప్రతిగాదు । స్తుతిగాదు యుత్పత్తి స్థితియుగాదు ।
మృతిగాదు స్మృతిగాదు శృతిగాదు ధృతిగాదు । కృతిగాదు వికృతి హంకృతియుగాదు
క్షితిగాదు మతిగాదు మితిగాదు ద్యుతిగాదు । యతిగాదు మూలప్రకృతియుగాదు ।
గీ॥ గతియు దుర్గతిగాదు సద్గతియుగాదు । గతము విగతముగాదు యాగతముగాదు ।
రమ్యగుణధామ భద్రాద్రి రామపరశు । రామనరసింహ్వదాసనంరక్షితాంహ్వ॥ ౯౩॥

* భావార్థము *

౯౩ * సర్వకాల సర్వావస్థలయందు చలించక పరిపూర్ణమైయున్న బట్టబయలు పతియు సతియు రతియు ప్రతియు స్తుతియు యుత్పత్తియు స్థితియు మృతియు స్మృతియు శృతియు ధృతియు కృతియు వికృతియు హంకృతియు క్షితియు మతియు మితియు ద్యుతియు యతియు మూలప్రకృతియు గతియు దుర్గతియు సద్గతియు గతము విగతము యాగతము యీ మొదలైన వివి యేదిగాదు.

Dr K Dayanandaswamy eBooks

* శ్రీ శి వ రా మ దీ క్షి తీ య్య మ ను బృ హ ద్వా వి ష్ఠం *

అ చ ల బో ధ సి ద్ధాం తం



నిర్వికారశూన్య సహజామనస్క రాజయోగ మార్గము.

(మూ ల ప్ర కృ తి ని ర స న ప్ర క ర ణ ము.)

గు రు సాం ప్ర దా య ల క్ష ణ ము.

"మూలం లేనియీగు తేరిగేశరీరం యేమీ లేదు" అనితనకుతానే తాత్పర్యం అయితే। మళ్లాతోచేటందుకు। యేమీలేదు గనుక। శరీరాన్ని గుర్తేరుగని బట్టబయలు। తనకుతానే స్వతఃసిద్ధాలయ్యయెన్నటికి చెలించకవున్న దేవున్నది। యిదిశరీరం లేని గురుసాంప్రదాయం। యిదేమహాఅద్వైతం। యిదేద్వైతాద్వైత రహితమైన పరమతత్త్వం। అద్వైతమంటే। విశిష్టాద్వైతం। కేవలఅద్వైతం కల లోనైనా లేదు। వున్నకాసంతసేపు। విశిష్టాద్వైతమే। మూలంలేనియీగు తేరిగేశరీరం యేమీలేదు" గనుక వ్యవహారం లేదు।

* స మా ధా న ము *

శంకరాచార్యులు

శ్రీభాష్యకార్గులతాత్పర్యం। అబద్ధమో। నిబద్ధో। నిబద్ధేఅని। శ్రీశంకరాచార్యులగారు సాధించినారు గనుక। నేను చదువుకొన్నాను। గనుక। వారిదానికి నేను నాకుతోచినంతప్రస్తరం చెప్పినాను। వారుఅనంది యేదో। అది విశిష్టమైంది। శుద్ధమార్గం। ఆచార్యకటాక్షంచాత। మూలంలేని యీగుర్తేరిగేశరీరమనే। తెరతీసి చూచినవారికి। అద్వైతం లేదు। విశిష్టాద్వైతం లేదు। యీరెండులేకుంటే ద్వైతవార్తే లేదు। సార్వకాలం యీశ్వరుడనేవ్యాపకం వున్నది। అదేగుణాలులేనిది। "వికారరహితేచయీశ్వరః" కలలోతోచిన రామకృష్ణులవలె కాదు। తెరఆవల। తెరయీవల వున్నది కుంఠితంగాని వైకుంఠం। ఆచార్యకటాక్షంగలవారికి। అరచేతిలో వైకుంఠం।

Dr K Dayanandaswamy eBooks

* మా య వా దు ల మా ర్గ ము. *

అఖిలాండకోటి బ్రహ్మాండాలకు । నేనుదాసుణ్ణిఅని । ఆచార్య స్వాముల వారుఅన్నవాక్యం । మూలంలేనియీగు తేరిగే శరీరం పరబ్రహ్మం । జ్ఞానమే నిర్గుణం । అన్నారాలేదా । అదేనేను యేలాగుఅంటే । మూలంలేని యీగు తేరిగేశరీరం పరబ్రహ్మం । మూలంలేనియీగు తేరిగేశరీరాలు స్వతంత్రాలు అయినా । పరబ్రహ్మమేఅయితే । అందరు । అందరికి శేవకులై నీళ్లు మోసుకు మోస్తారు । వండిమోసుకు పెడుచారు। అగ్నిహోత్రాలు మోసుకు చేస్తారు। మాదిగవాండ్లవలె । మాలవాండ్లవలె । మేముబ్రాహ్మలమని । మెందుకు అభిమానంవుండవలె । అందుకే మాయావాదులమార్గం ।

* సి ద్ధాం త ము. *

విచారించండి । మాసిద్ధాంతం । మూలంలేని యీగు తేరిగేశరీరమనే తెర తీసివేస్తేయేమీలేదు । అంతా వైకుంఠమే। అంతాకల్పనారహితమైనకైలాసమే శృతి॥ "తద్విష్ణోఃపరమంపదం ।సదాపశ్యంతిసూరయః । యద్గత్వానివర్తంతే। తద్ధామపరమంమమ । తతఃపదంతత్పరిమార్గితవ్యం । యస్మిన్గతానివర్తంతే భూయః" అందుకే మూలంలేని యీగు తేరిగే శరీరంఅనే తెరతీసి । అందరికి చూచేకొరకు । "ఉత్తమఃపురుష స్త్వన్యః । వాక్యడే । అంటే । మూలంలేనియీగు తేరిగేశరీరం। యేమీలేకుంటే । వున్నదిఅని । తాత్పర్యం ।

శ్లో॥ యస్మాత్క్షరమతీతోహం । మక్షరాదపిచోత్తమః ।
" ఉత్కృష్ట తమః । అక్షరదపిచ । అమోఘోత్తమః । అక్షరపర
బ్రహ్మణోపి । క్షరాక్షరాభ్యాంఅన్యః" ।

అందుకే । మూలంలేనియీగు తేరిగేశరీరంయేమీలేని । యీబట్టబయలు యింతకంటేయెక్కువ లేదు । మూలంలేని యీగు తేరిగేశరీరంకంటే తక్కువ లేదు । "మూలంలేని యీగు తేరిగేశరీరం యేమీలేదు" యీబట్టబయలే వున్నది । "మూలంలేనియీగు తేరిగేశరీరంయేమీలేదు" యిదేభ్రాంతిలేని రాజమార్గం ।

Dr K Dayanandaswamy eBooks

* వాసిష్ట ప్రమాణము. *

యీశరీరం వున్నదనే భ్రాంతి చాతనే। అనేకభ్రాంతులు వున్నవి। సార్వకాలం చలించకవున్న। యీబట్టబయలుకు యేమిభ్రాంతివున్నది।వున్న దానికి లేక పాయ। లేనిది యేమీలేదు। అందుకే వసిష్టురామస్వామికి చెప్పినాడు।

శ్లో॥ భ్రమేణాహంభ్రమేణత్వం। భ్రమేణోపాసకోజనః।
భ్రమేణేశ్వరభావత్వం। భ్రమమూలమిదంజగత్॥

అందుకేవున్న బట్టబయలుకు వొక్కటైనా భ్రాంతిలేదు।"మూలంలేనియీగుతెరిగేశరీరంయేమీలేదు" యిక భ్రాంతియేమిటికి।

* లెక్కతీర్పు. *

వున్నబట్టబయలుకుయేమీలేదు।యేమీలేనియీగుతెరిగేశరీరంయేమీలేదు। వొక్కటీరే వ్యవహారంవడిశె। చించివేసిన పత్రం యెవరిదగ్గిర వున్నా యేమీలేదు। భయం తీరిపాయ। తీదీపులు వడిశె। లెక్కతీర్పటం కాకుంటే। యేవేళకైనా మొఖంనలుపే। అనిపిస్తుంది।యిప్పుడుయెక్కడనిలవబడ్డాభయం లేదు। చచ్చేది యేమి। బ్రతికేది యేమి। వున్నదానికియెప్పుడు వొక్కటీరె। నేను యేమీలేదు। నీవుయేమీలేదు। వున్నదానికి యేజోలిపట్టదు। వున్నది పుణ్యం చెయ్యదు। పాపం చెయ్యదు। నేను యేమీలేదు నీవు యేమీలేదు। యిద్దరం యేమీలేకుంటే। వున్నది వున్నట్టే వుండె। యేమీలేనిది యేమీ లేకపాయ। వుత్తభ్రాంతిగనోయి। యీలాగని అందరు అనుకుంచాచు। లెస్సువిచారించి। లెక్కతీర్పటంఅయితే, భయం వుండదు। విచారించకుంటే। యేమిరంకో అనిపిస్తుంది। విచారించితే వున్నదివున్నట్టేవుండె। యేమీలేనిది యేమీ లేకపాయ।

* బట్టబయలులక్షణము. *

యీబట్టబయలు। పుట్టదు। పుట్టించదు। యీబట్టబయలు భోంచెయ్యదు। గనుక శుక్లంలేదు। నీళ్లుతాగదు। గనుక। నెత్తురులేదు। యీబట్ట,బయలుకు యెముకలేదు। గనుక రతిక్రీడచెయ్యదు। అందుకే। యీబట్ట బయలు। క్రిమా శూన్యంఅయింది। యీబట్టబయలుకు పుట్టుకలేదు। గనక। ఆడదికాదు। మొగ వాడుకాదు। నపుంసకంకాదు। అందుకే। వొక్కటైనావికారం। లేదు।

Dr K Dayanandaswamy eBooks

* బోధలక్షణము *

యీబట్టబయలుకు శరీరంలేకుండగానే। రాకడాలేదు। పోకడాలేదు।అచలం కదలక। మెదలక। వొక్కటే తీరుగానె। సార్వకాలం వున్నది। అంతా యీబట్టబయలే।యీబట్టబయలే।అఛేద్యం-అదాహ్యం-అక్లేద్యం।అశోష్యం సరేవాయి। అన్నిసూటిపడుభావి।వాయి।యీబట్టబయలేనిత్యం।యిదేసర్వగతం।యిదేస్థాణు। యిదేఅచలం।యిదేబహుకాలాలది।అనిసరిపోభావి।వాయి।యీబట్టబయలు కొట్టేది కాదు।కొట్టబడేది కాదు।యీబట్టబయలు యెవరిని కొడుచుంది। యెవరిని చంపుచుంది। యీబట్ట బయలుకు యెరుకలేదు। యెరుకలేనిదానికి యిచ్చపుట్టనేపుట్టదు।యీబట్టబయలును। యేమిఅడిగినా చెప్పనేచెప్పదుగదా? దానంతవాడే। దాన్ని అడుగవలె। దానిఅంతది। అదే। యీబట్ట బయలుకు బయలులేదు। యీబట్టబయలు నేనువున్నానని యెరుగదు। యీశరీరాలులేవని। యెరుగదు।అన్నికలలోనే సకలమున్నట్టు। యీబట్టబయలుకు యెరుకలేదు గనుక। వొక్కటిఅయినావికారంలేదు। యీబట్టబయలువొక్కజోలిఅయినా యెరుగదు। మొదలే యీబట్టబయలు వున్నాదిగనుక। వొక్కటి అయినా భ్రాంతివుండదు। యీబట్టబయలు తనకుతానే స్వతఃసిద్ధంఅయి। సార్వకాలం చలించక। వొక్కటిఅయినా। వున్నదిలేదని। యెరుకలేనిదాన్ని కనుక్కోక। యేమీలేనిదేవున్నది। భ్రాంతిలేనిది। భ్రాంతివున్నదిఅని అనుకుంటూవున్నది। అని। తీసివేసినకొద్ది। యేమీలేనిది। మళ్లామళ్లా వున్నట్టు తోస్తుంది। గనుక మొదలే।యీబట్టబయలు వున్నాదిఅని సార్వకాలంమరువకవుంటే యేమీబాధ లేదు। అనిఅనుకున్నకొద్ది। వున్నట్టువుంచుంది। గనుక। పొట్టుదంచుకొన్నట్టు వుంచుందిగాని యేమీబాగులేదు। మొదలె యీబట్టబయలు వున్నాదని। చాలాఅభ్యాసంచేస్తే। చాలా సంశయం లేకపోచుంది। సరేకాని। యీబట్టబయలే। నేనువున్నానని అనుకుంటూ వున్నాది। యేమీలేదు। వున్నదంటే లేదు। లేదుఅనబడుతూ వున్నాది। పూర్తిగా నామాట వినండి। వున్నదానికి వొక్కటిఅయినా।సాధనలేకనే। తనకుతానే స్వతఃసిద్ధమైచలించక।సార్వకాలం వొక్కతీరుగానె వున్నది। వొక్కటే యుక్తి। యీశరీరం పుట్టకమునుపు। శరీరంవున్నాది। యేమీలేదు। యీలాగు తనకుతానేదృష్టము।సాధన చెయ్యవలెనా। యేమీలేదు। తనకుతానేదృష్టం।

ఇతి శ్రీమద్గురు శివరామదీక్షితప్రభావే వేదాంతవిచారణే

మూలప్రకృతినిరసన ప్రకరణాఖ్యః ప్రథమోధ్యాయః



Dr K Dayanandaswamy eBooks

* కం దా ర్ధ ము. *

(౩౭) * యింతింతనియనరానిది * వింతలుశాయనిది యెన్ని నేర్పులగనినన్ * చింత లెరుంగనిదీబయ * లెంతనివివిపితు నేనికేమీారపృథుకా * తెల్పుటమినుట మికపెద్దాకథకా. * సంతాత మొకరీతి సకలాదేశములాయం * దంతాట నిండున్న దదుగోచరి పూర్ణాము * యేమీారపృథుకా * తెల్పుటమినుట మికపెద్దాకథకా॥

* త త్త్వ ము. *

ప ల్ల వి

తెలియరాదెవరికైన తెలియరానగమ్యమూ

అ ను ప ల్ల వి

తెలియవచ్చు తెలియరాదు తెలియవచ్చుజ్ఞానికీ॥ ॥౧॥ తె॥

చ ర ణ ము లు

రాశి వొక్కటుండుగాని రకముగా దెన్నడూ। రాశిపోవవు వెళపుజూడ రాజ్య మంచుగానమూ ॥ తె॥ ౨॥ రాశిగొల్వబోయి తేను రాజులూప్రజలందరూ ।రాశి లోనెమునిగిపోయిరి రాశిపేరుజెప్పడీ ॥ తె॥ ౩॥ వానకాలమైనరాశి నానిమొలుపుజూపదూ । ఘాలిచాత వహ్నిచాత హాని బొందదెన్నడూ ॥ తె॥ ౪॥ దానమియ్యబోయి తేను తరముగాదెవరికీ । కానవచ్చు కానరాదు కానవచ్చు జ్ఞానికీ॥ తె॥ ౫॥ ముట్టిమూటగట్టబో తెచిట్టిదైనమిగలవూ।పొట్లిపోవుయిఘముసైన పిట్టలైనమెయ్యవూ॥ తె॥ ౬॥ పట్టబోతె లేదుగాని బట్టబైటనుండునూ । పట్టి దీనిగుట్టుసద్గురు ప్రభువుదేవుడెరుగునూ ॥ తె॥ ౭॥

* తత్త్వము *

ప ల్ల వి

ఆదుగోసద్గురుపాదనూా । నాలోకింప । యఖిలాతరామోదమూ॥

అ ను ప ల్ల వి.

సదమలంబగు వెలియులోపల । సర్వసాక్షిగ వెలయుబ్రహ్మము ।
ముదమలరసద్గురునివలనను । యిదియటంచు నెరుంగువారికి॥ ॥అ॥ ॥౧॥

చ ర ణ ము లు

చూడాశక్యముగాదూ యేయెడలాను జాడాయేమియులేదు ।నాడునేడునులేక

Dr K Dayanandaswamy eBooks

వకరివిజోడుగూడక పూర్ణమైతానాడపాడక యున్నయచల మనారతముగను గొన్నవారికి ॥అ॥౨॥ భేదాభేదములూగాక మిక్కుటమైన గాథాలేమియులేకా। ఖేదమోదములందుచిత్తము నూదకనుమహనియ్యజనముల పాదపద్మములందు భక్తిని పారవశ్యము గల్గువారికి ॥అ॥౩॥ ప్రాపూ దాపనరానిదీ లేశమైన కోపా తాపములేనిదీ। యూపదలబొందకనుయేయూ రోషణంబులు లేక సర్వ వ్యాపకం బగుపరమ గుహ్యము యేపుమీర నెరుంగువారికి ॥అ॥౪॥ పరమార్థహస్యమనీ బోధించు శ్రీతిరువెంగళాగురునీ। గురుతరంబగు ఆత్మనిశ్చల కరము గానెరనమ్మి నిరతము సురుచిరంబుగ ద్వాదశాక్షరి నరయసంస్థితిబొందువారికి॥౫॥అద-గో॥

* తత్వము. *

పల్లవి.

యన్నదు రెండుగాకయున్నది।వొక్కటీ। వున్నదివుండిలేక వున్నదివొక్కటీ॥

అనుపల్లవి

తిన్నాగాద్వాదాశీవున్నా దేనిజము। నేనన్న దేమియులేక వున్నదున్నట్లుగా కన్నవారికివొక్కటీ ॥యన్నదు॥

చరణములు.

పట్ట ముట్టగరాక పట్టువిడుపులులేక। బట్టబయిటనుండి దట్టామైఅంతాట తగిలీపాయనువొక్కటీ।యన్నదు రెండుగాకయున్నదివొక్కటీ॥ ॥౨॥ రాకపోకడ లేక రభస మెన్నదుగాక।జోకాతోదలచి ఆలోకానచేశేవి వేకులకునువొక్కటీ ॥యన్నదు॥ ॥౩॥ వుండిలేనిసృష్టి నిండిఆంతటాను। అండబాయకతాను ఆది మధ్యాంతము లరయారానిదివొక్కటీ॥ ॥యన్నదు॥ ॥౪॥ అన్నవిన్న శబ్దమన్న దేమియులేక। భిన్నభిన్నములన్నిసున్న జేసిసుప్రసన్నమైనదివొక్కటీ॥యన్నదు॥ అప్పుడిప్పుడనక చప్పుడన్నది లేక। చొప్పెరుగ రాకను తప్పొప్పు లనియేటి ముప్పులేనిదివొక్కటీ ॥యన్నదు॥ ॥౬॥ జెపమూలకందాక తపమూలకందాక। వుపములకందాక వూహాపోహలులేక వునికై వున్నదివొక్కటీ॥యన్నదు॥౮॥ ద్వయదోషమును లేక ద్వయితమెన్నదుగాక।నయము చెడ్డదిగాక నానావిధము గాక నమితమైనది వొక్కటీ॥ ॥యన్నదు॥ ॥౮॥ చూపూలకందాక సూన్యా మగుచుసర్వ।వ్యాపాకమైనసద్రూపాకమైనా నిరూపమైనదివొక్కటీ॥యన్నదు।

Dr K Dayanandaswamy eBooks

సుకృతాభేదములేక సుఖదుఃఖమును లేక । సుకృతాలకే ప్రాప్తు సుస్థిరమగు చును సులభ మైనది వాక్కటీ॥ ॥యున్న దు॥ ॥౯॥ కులము శీలం బౌను నలవెన్న దియు లేక। సలలితమయి యుండి సర్వసర్వోత్తమ స్థానమన్నది వాక్కటీ॥ ॥యున్న॥ సాధానసాధ్య వివాదులకందాక । వాదభేదములన్ని భేదించియును వేద వేద్య మన్నది వాక్కటీ॥ ॥యున్న దు॥ ॥౧౧॥ కదలాక నొదలాక బదులెన్నడును లేక। సదమలాత్ములకో సుసంయోగమయి సర్వపరిపూర్ణమును వాక్కటీ॥ యున్న దు లక్షలక్షములు నిలక్షమునొందు। ప్రత్యేకమూచల పారబ్రహ్మమయి నపరము గోప్యమైనది వాక్కటీ॥ ॥యున్న దు॥ ॥౧౨॥ గురుగశిరికల్ప కోటాలో నెల కొన్న।పరమాద మూసుగురులజ్ఞానార్యుల చరణమన్నది వాక్కటీ॥ యున్న దు రెండుగాకయున్నది వాక్కటీ॥ ॥౧౩॥

రాగం శంకరాభరణము-మిశ్రజాతి

* తత్త్వము. *

పల్లవి.

యిదుగో చూడుడి బ్రహ్మము। భ్రాంతినిజి మ్మా। దిదుగో చూడుడి బ్రహ్మము॥

అనుపల్లవి.

యిదుగో చూడుడి బ్రహ్మ మెప్పుడు। కదలక నిలిచి యున్నదదుగో। సదమలం బగు గురునివాక్యము ముదమలరజపియించు వారలు॥ ॥యిదుగో॥ ॥౧॥

చరణములు.

గొప్ప కొంచెమునక యెప్పుడు చెప్పశక్యముగాక యున్నది। తప్పు త్రోవల దిరుగు వారికి యెప్పటికి కనుపడని వస్తువు॥యిదు॥౨॥ క్షరమునక్షరమునకు నావల పర మపదమని చెప్పబడ్డది।గురుతుమీరిన వారలకునది పరమగోప్యమైన మార్గము ॥యిదు॥ ॥౩॥ చూపు రూపులు లేక సతతము వ్యాపకంబై నిండియున్నది। పాప రహితంబైనది దెకను తేపకును యెడ తెగకనున్నది॥ ॥యిదు॥ ॥౪॥ మాయతను వివిధమాయమైనను కాయముగ నంతటనున్నది। బాయుమిప్పుడుని వేగమె న్యాయ మన్యాయములు లేనిది॥ ॥యిదు॥ ॥౫॥ గురుని చేతను దెలియుమిప్పుడు పరగద్వాదశి షోడశి దెలుసు। మరుగు లేకను కన్నవారల దురితములు పోగొట్టి గాచును॥ ॥యిదు॥ ॥౬॥ మన్ననతో భాగవతకృష్ణమతిన్ని గావినుమనుచు వారలు కన్న సాక్షి చె దెల్పిరిప్పుడు సన్నుతించిన బ్రహ్మమిదె యనె॥ ॥యిద॥ ॥౭॥ఫీలు ఖానలక్ష్మణాఖ్యుని కీలు దెల్పెద వేగరమ్మని। పాలుమాలికలుడిగి కనుమిక మేలు గల్గును జన్మలేదనె॥ యిదుగో చూడుడి॥౮॥

Dr K Dayanandaswamy eBooks

* తత్త్వము. *

పల్లవి.

చూడరాయీబ్రహ్మమూ । ఎడతెగకనున్నది । యూడజూచినబ్రహ్మమూ॥

అనుపల్లవి.

చూడరాయీబ్రహ్మమెప్పుడు జోడులేనిది నామరూపము ।
నాడునేడునులేకనిరతము గూఢముగగురురూపమైనది॥చూ॥

చరణములు.

జనకశుకసాందీపకృష్ణుడు అనువుగాఅర్జునుడు మొదలగు।ఘనులుమౌనులు ఋషులుయోగులు సనకనారదులెన్నదగినది॥ ॥చూ॥ ॥౨॥ శ్రీధరులుశివరామ దీక్షితులాదిగాగలఅప్పబ్రహ్మము । మోదముతోశ్రీపరశురామ మూర్తిదేశిక వరులుగన్నది॥చూ॥ ॥౩॥ ధరణిలోభాగవతకృష్ణుడు పరమపదమునుతనిచేగని సరగునవినులక్ష్మణాఖ్యని తిరిగిజన్మమురానెరాదనె॥ ॥చూడరా॥ ॥౪॥

గీ॥ చెవినిల్లుగట్టిచెప్పెనువేమన । బట్టబయలనుండుబ్రహ్మమనుచు ।
బుద్ధిగలిగియందుబొందిసుఖింపుడీ । విశ్వదాభిరామవినరవేమా॥

* నామరహితాచలపరిపూర్ణసుధాకరము. *

* సీసార్థము. *

నీపుట్టుకకుముందునీపుట్టకప్పుడు । దుదమొదలింతైనదోపకుండు ।
జూచెదనన్ననీజూపులకందదు । వర్ణించబడదుయవర్ణమగుట ।
బుద్ధికిజిక్కదుపూర్ణమైయున్నది । యింతంతయనుటకునంతులేదు ।
యేమిజెప్పుదురోరియేమిలేకనెయిట్లు ॥ అనుటకశక్యమైనదీ । తలపులులేక ।
వినుటకువినరానిదీ । తనువంతులేకయే । మనరాకసర్వకాల । మునునొక్క తీరుగానె । కనరాకయున్నదీరా॥అనుటకశక్యమైనదీ॥

Dr K Dayanandaswamy eBooks

* కం దా ర్థ ము *

(౩౮) * ఆకాశాదికభూతా * నీకాత్మకమగుచుమెరుక *యీజగమయ్యె * రాకడ పోకడదీనికి * ప్రాకటముగ దేనిలోనో * బట్టాబయులదిరా * కాదనియంటె వట్టిపల్కిదిరా * లోకత్రయముతనలోపాలదిరుగాగ * జోకతోడుతదాని జోలెరుగనిదియేదో బట్టాబయులదిరా * కాదనియంటె * వట్టిపల్కిదిరా॥

* అ చ ల బో ధా ష ట్కం *

సీ॥ వినరయ్యజనులారవిన జేతుశివరామ । దీక్షితుల్ జేశిన తెనుగుబోధ ।
లోగలయర్థంబునేగంటివరపరశు । రామసీతారామరత్నమునకు ।
సేవజేయుచు ప్రియశిష్యుడనై భాగ । వతకృష్ణడను పేరవసుధమీద ।
వెలశితియీబోధవృత్తాంతమెరుగక । నంబరబోధనియపహాసించి ।
గీ॥ వినరుకొందరువినకున్న విలువదిగునె । వొకమహాత్మునికనిశిష్యుడొకడడిగిన ।
నతడువానినిజూచియిట్లనిమెదీల్చి । వినుముణామాటమీదనీమనసిడియనీ॥

సీ॥ అహమునేదాన్నెన్నడంటసినిజముదా । నవికారిగనుక నేననదులేని ।
యహమనేమాటతదవికారినెరుగదా । యవికారిలోజేరియాడుచుండి ।
యిదెపంచభూతాలనేపుత్రోసీనిన । తల్లితల్లినిగన్నతల్లిదండ్రి ।
యవికారియొకటున్నదని తెల్పికనిదాన్ని । లేనినేలేననితానెరిగిన ।
గీ॥ నేనునిలచుండదదిబోవదానివెంట । దానిసంతతియరుగనుతక్షణమున ।
మొదటిదచలంబురెండోది మొదలులేని । యట్టియీగురు తెరుగుమేననివచించీ॥

కం॥ అనహమునకహమునరుసు * ప్తిని మేల్కనుదీటుజేశి * వినుమహమును మే।
ల్కను రెంట్నిదీశి వేశిన * ననహముగాథాసుషుప్తు * లాపైనిలచుణ॥ ॥౩॥

సీ॥ మొదలులేక నెవచ్చి మొదలై ప్రపంచాన్ని । పుట్టించిరక్షించిపొలియజేయు ।
నిదియెమూలంలేనియీగురుతెరిగే । శరీరంబుదానవికారియైన ।
యీపుత్తబట్టబయలేవున్నదంమనే । లేననిగుతెఱిగిలేకయున్న ।
దానితోటిపోవుదాని ప్రపంచంబు । మిగులదంబరమైనమిగులునట్టి ।
గీ॥ వస్తువచలంబునిత్యంబువాస్తవంబు । సర్వగతమజమవికారిస్థాణువెరుక ।
మరుపుతెరుగనిదింతైనమరుగులేక । నిబిడమైయుండియున్నది నేనుగాందీ॥౪॥

Dr K Dayanandaswamy eBooks

కం॥ అనిగురువరుడెరిగించిన * వినియతడాబోధజెందె * వేడ్కనుయీబో।
ధనువిన్నకన్నసరుల * ట్లనెతదో్ఫధార్థమబ్బు * యహామనరుజుమీా॥గీ॥

గీ॥ ఉన్నదానిలోనపుళ్ పుళక్యైనట్టి । గురువరుండుశిష్యవరునువారి ।
బోధనేనుమీాకుబోధించినదిమీార । లేనుళక్యళక్తిానుళక్తి॥

* ఇతి * శ్రీ మ ద్భా గ వ కృ ష్ణ వి ర చి త *

(అ చ ల బో ధా మ ట్యం)

* నా మ ర హి తా చ ల ప రి పూ ర్ణ సు ధా క ర ము. *

* సీ సా ర్థ ము. *

సర్వప్రపంచముల్ జననంబుమరణంబు ।నొందు నెందునపూర్ణమందురదియె।
దేహంబు తెరుగదు దేహులుతాగాదు । తక్కువెక్కువలన్నతలపులేదు ।
యింద్రజాలంబులనేమియుజూపదు;। కొట్టిన తెగదికకోపపడదు ।
యుబ్బదుపొగడినను త్తదియనరాదు ॥ చింత లేమియుబొందదు । బ్రహ్మవేత్తల
యంతరంగమువిడువదు । గంతులువేయుచుయిది ।కాదన్నగాకపోదు । యింతం
తనరానిదినే । నెంతనిదెల్పుదును । చింతలేమియుబొందదూ॥ బ్రహ్మవేత్తల
యంతరంగమువిడువదు॥

* గు రు శి ష్య సం వా ద ము. *

సీ॥ శ్రీమహాదేవుడాశ్రితభక్తమందారు । డఘపరిధ్వంసినిరామయుండు ।
నిత్యనిరాలంబనిర్మలనిజమూర్తి । పరశివుండాపరబ్రంహ్మసత్య ।
నిత్యనిరాకారునిజచిన్మయానందు । డనఘుడప్రమేయుడమితరూపు ।
డభవుండునవ్యయుడాద్యంతరహితుండు । రంజనాతీతనిరంజనుండు।

గీ॥ సచ్చిదానందుడమలుండు శాశ్వితుండు । ఈశ్వరుండునునిఖిలలోకేశ్వరుండు ।
కపటనాటకనాధుండుగరళధరుడు । నమ్మహాత్ముండుజగదాంగుడటయుండు॥

సీ॥ విశ్వతోదేవుండువిశ్వతోముఖుడును। విశ్వతశ్చక్షుండువినుకుమార।
విశ్వతోవక్త్రుండువిశ్వతోజిహ్వుండు। విశ్వతశ్శ్రోత్రుండువినుకుమార।
విశ్వతోబాహుండువిశ్వతశ్చరణుండు। విశ్వతోఘ్రాణుండువినుకుమార।
విశ్వతోరూపుండువిశ్వతఃప్రాణుండు। విశ్వతఃపూజ్యుండువినుకుమార।
గీ॥ అట్టివిశ్వాత్ముడఖిలలోకాధినాథు। డమ్మహానవ్యపరశివబ్రహ్మమునకు।
గలపంచాననంబులాకతనసర్వ। సృష్టివిజృంభణంబువిస్పష్టమయ్యె॥

వ॥ దేవా? తదియ్య శివాననంబు లెట్టివనిన సద్యోజాత వామదేవా ఘోర తత్పురుషేశానాదిపంచమహాముఖంబులయ్యె.తద్విధానంబుల పంచశాస్త్రోద్భవంబయ్యె. యెవ్విధంబనిన నమశ్శివాయ యనియెడు పంచమహా బీజాక్షరంబులు నట్టిపంచాక్షరంబులు నమ్మహాదేవుని ముఖంబులసంభవించె నట్టితెరం గెరింగించెద నెట్లనిన. సద్యోజాతముఖంబున నకారంబును వామదేవాననంబున మకారంబును అఘోరాననంబున శికారంబును తత్పురుషాననంబున వకారంబును ఈశానాననంబున యకారంబును నివ్విధంబున నుద్భవించె తత్ప్రకృతాక్షరంబులవలన పృథివ్యాపస్తేజోవాయురాకాశంబులు సంభవించెజగత్కారణార్థంబై నకారంబు పృథివియు నాదరూపం మకారంబున బిందురూపంబైన జలంబును మాయాంధాకార కర్మచ్ఛేదనార్థంబై శికారంబున వహ్నియు వకారంబున ప్రాణపదంబైన పవనంబును యకారంబున నిరాకారంబైన నభంబును నిత్తెరంగున పంచమహాభూతంబులుద్భవంబయ్యె తదియ్య భూజలాగ్ని పవనాకాశంబులుంగూడి బ్రహ్మాండకల్పితంబయ్యె అట్లుగావున నీపంచమహాభూత ప్రభావంబు లెరింగించెద నాకర్ణింపుము.

గీ॥ నిఖిలలోకాధిలోకముల్ నీరజాక్షు। డంబుజాసనుడింద్రాదులఖిలదేవ।
దానవాధ్యక్షులాపంచతత్త్వములను। నుద్భవంబైరినిట్లునత్యద్భుతముగ॥

కం॥ స్త్రీపుంనపుంసజీవము * హాపరిమితలీటకీట * కాదికనానా।
రూపులునుచరాచరములు * ప్రాపగునాతత్త్వములను * ప్రభవంబయ్యెన్॥

గీ॥ అట్లుగావునబ్రహ్మాండమఖిలజనన। కారణాద్యంతమునుదెలియగానుపన్య।
సించితోమ్మిదాతత్త్వప్రశంసలెన్న। దరశివాణీసుతైన సుతమవివేకా॥

Dr K Dayanandaswamy eBooks

3ా * తండోపతండములుగా * దండిఝషాదికములన్ని * తనలోపలనుద్దండతనుండినపోయిన * నుండుసముద్రంబు యెరుగ * కుండు నెప్పటికీ * పరిపూర్ణామిట్లుండు నెప్పటికీ *. యెండామావులరీతి నుండేటిబ్రంహాండ*ముండీనపోయిన రెండూగుర్తేరు గాని * దుండూ నెప్పటికీ *పరిపూర్ణామిట్లుండు నెప్పటికీ॥

కం॥ జలమందుమొదలులేకనె * జలచరములుబుట్టిపెరిగి * సమసినరీనతిఁ ।
అలపూర్ణాములోనే * విలసజ్జననంబుస్థితియు * విలయములౌరా॥౯౦॥

కం॥ అచలమున మొదలులేకనె * సచరాచరజంతునిచయ * జననమగు।
యప్పుచయమునలేనిజలచర*నిచయముజన్మించినట్లు*నిశ్చయముసుమీ॥౯౧॥

కం॥ నీరందుచాపలేకనె * నీరునజన్మించిమించి * నీల్గినరీతిఁ ।
తోరముగుబట్టబైటను * వారకగుర్తెరుగుమేను * వచ్చుఁబోవుఁ॥౯౨॥

కం॥ జలధిజలచరములోపల * గలదాజలరాసిలోని * జలచరమువలెఁ ।
జలధినిత్యంబనిత్యము * జలచరమట్లుచలచలను * సరణులుగనుమీ॥౯౩॥

కం॥ జలరాశికిబుట్టుపుగద * జలచరములువాటికవ్వే * జనియించుగదా ।
కలకాలమిట్లుబయలెరు * కలగాంచినసంశయంబు * కడకేగుజుమీ॥౯౪॥

* గురుశిష్యసంవాదము. *

చం॥ వననిధియందుజీవులు నివాసములైవిహరింపుచుండియు ।
వ్వననిధినిండినిందుకునివాసములంచు నెరుంగనట్టులఁ ।
ఘనతరశ్రీసదాశివుని గర్భమునందుచరాచరాదులుఁ ।
మనుచుజరింపుచుండి పరమాత్మునెరుంగవుమూఢజీవులుఁ ॥

* నామరహితాచలపరిపూర్ణసుధాకరము *

* సీసార్థము. *

గుంపుగుంపులుగాగగోయిలలాదిగా ।యండజంబులుతనందుండియున్న।

Dr K Dayanandaswamy eBooks

నేగుచుండినవ్యక్తమింతైన దెలియని । కరణినిపూర్ణంబుఘనముగాను ।
తనయందుబుట్టినదనయందుగిట్టిన । నెరుకనుయింతైన నెరుగబోదు ।
సూర్యుండుతమసముజూడంగనేర్చునా॥ దివ్వెతనయొక్క కాంతిని । అర
యునఅన్నిటి । నేవెలుగజేతునని । భావమలరారగురుని । సేవాజేయుచునీవు
యీవిధమంతగనుము । కేవలమనుచుదెల్పితి॥ దివ్వెతనయొక్క కాంతిని।అర
యునఅన్నిటి। నేవెలుగజేతునని॥

౮౦ * యెరుకతోవచ్చినవిశ్వము * యెరుకతో జనుగానినిల్వ * దీబయలైతే *
యెరుకతోరాదెరుకతోబో * దెరుకతనందేమిలేదు * యిదినిశ్చయమురా * వుండుంటె
యీయెరుకేతానారా * యెరుకాయెరిగినవస్తు వెరుకాని తెలియుము * యెరుకాయెరు
గదుబయలు నిట్టిదట్టిదియన * నిదినిశ్చయమురా * వుంటుంటెయీ యెరుకేతానారా

* సర్వార్థ సార సంగ్రహము *

సీ॥ జన్మప్రవృద్ధినాశంబులన్నవిలేక । నామరూపంబులెన్నటికిలేక ।
స్థూలసూక్ష్మంబులుక్షుత్పిపాసలులేక । శోకమోహంబులసుద్దిలేక ।
కర్తృత్వభోక్తృత్వకర్తవ్యములులేక । రక్తశుక్లాదివర్ణములులేక ।
ఖేదమోదవినోదభేదంబులును లేక । పరికింపపుణ్యపాపములులేక ।
గీ॥ నెరుకమరుపులేక నెంచనంటక । నియతిలేక తెలివినిద్రలేక ।
పగలురాత్రిలేక భాసిల్లు నెయ్యది । నదియెనీస్వరూపమమలహృదయా॥

గీ॥ అమలమద్వయమవ్యక్తమప్రతర్క్య । మాదిమధ్యాంతవర్జితమగుచుసర్వ ।
పూర్ణపరమాత్మతేజమైభాసగుచుండు।నదియునేననిభావించుమమలహృదయ

కం॥ అహమస్మిబ్రహ్మాదిక * బహుతరవాక్యార్థములకు * పరిభాసిలునా ।
మహనియ్యతేజమెయ్యది * రహినదియేనేనటంచు * రంజిల్లువెసన్॥

కం॥ మానసదృష్టిజ్ఞానా * జ్ఞానంబులమీరిగగన * సదృశంబగుచున్ ।
బూనినిరామయనిర్గుణ * మానితముగనాత్మనీవె * మర్మముదెలియన్॥

గీ॥ అజపమస్తోత్రపాఠమనర్చనంబు । యంత్రమధ్యానమవిచారమగుచుసదృశ ।
శూన్యనిర్గుణరూపకస్ఫూర్తిదనరు । నదియెపరమాత్మనిజరూపమదియెనీవు

గీ॥ అప్రకాశమానమజడంబునవికార । మగణితంబసాధ్యమనియమంబ ।
మాయకంబచింత్యమానంబునమనస్క । రూఢివెలయునీస్వరూపవిధము॥

Dr K Dayanandaswamy eBooks

* కం దా ర్థ ము *

(౪౧)* రవితమసమున్న దెరుగునె * ప్రవిమలదావాగ్ని చదలు*బట్టునెరుగునా * దివమునురాత్రిరాత్రిని * దివమెరుగునెలేమి * లక్ష్మీదేవియెరుగునా * అన్నమును భూదేవియెరుగునా * భవనాశస్థితులురాపాడేటిమెరుకాను * భవనాశస్థితి లేనిబయ ల్లెరుగదు * లక్ష్మీదేవియెరుగునా * అన్నమునూభూ * దేవియెరుగునా॥

* మూ ల స్తం భ ము *

వ॥ యింకొక్క రహస్యంబడిగెదము బ్రహ్మప్రళయంబున చరాచర జంతు సంతానంబును దేవముని యక్షరాక్షసనాక నివాసులును చతుర్దశ భువనం బులంబుట్టిన జీవులు యెవ్వనియందణంగు యెవ్వనివలన పునరుత్పత్తియగు లోకాలోకంబులు మగుడనేవిధంబున వర్ణాశ్రమ ధర్మంబులు పరిపూర్ణం బులై యుండు నెరుంగనానతియ్యవలయునని విన్నవించిన మార్కండేయుండు యిట్లనిచెప్పందొణంగె నీచతుర్యుగంబులు వెయ్యేశిదిరిగిన బ్రహ్మకు నొక్క దినంబగు యిట్టిదినంబులు ముప్పదియైనమాసంబగు యిట్టిమాసంబులుపన్రెండు అయిన నొక్క వర్షంబగు యిట్టినూరు సంవత్సరంబులు చనంగాను బ్రహ్మ ప్రళయంబనంబడును నాప్రళయకల్పంబున పరంజ్యోతియైన విశ్వకర్మ ఆవర్త పుష్కరాంబర మేఘంబుల మూటిని శృంఖళంబులు విడిచి ఆవర్తకంబను మేఘంబును బ్రహ్మప్రళయంబునకు ప్రయోగించ్చె పుష్కరాంబర మేఘంబుల యప్పటియట్లనిలిపెను ఆవర్తక మేఘంబు చినుకు మున్నూరామడ వెళపు అఘోరవర్షంబు గురియించిన యేకార్ణవంబై భువనంబులెల్ల జలమయంబై భయంకరంబైన భువనరక్షకుండైన మాధవుండు ప్రళయకల్పంబుగానెరింగి చరాచరజంతు సంతానంబును దేవ ముని యక్ష రక్షోరగాదులను బ్రహ్మను తనగర్భగోళంబున నిముడుకొను నట్టి సూక్ష్మాకారంబున క్షీరాబ్ధియందువటపత్రశ యనుడై యోగనిద్రావిలోలుండునై పరంజ్యోతిజ్ఞానంబుననుండె నంత గాలంబు మహావర్షంబు వెలువక కురిశిన చతుర్దశభువనంబులు యేకార్ణవంబయ్యె నంత యోగనిద్రావిలోలుండైన విష్ణునాభిని సహస్ర పత్రంబుల కమలంబు

Dr K Dayanandaswamy eBooks

బుట్టె నాకమలంబున చతుర్ముఖంబుల బ్రహ్మయుద్భవించె నుద్భవించితపస్సు చేశిన విశ్వపురుషానంత బ్రహ్మస్వరూపుండగు విశ్వబ్రహ్మవచ్చి నిలుచుటం జూచి బ్రహ్మవిష్ణువుల చతుర్వేదార్థసారంబుల స్తుతియించిన నంతనాపరాత్పరుండగు విశ్వబ్రహ్మ భానుకోటిప్రభా పుంజరంజితుండును పంచముఖుండును అఘోరముఖ బడబాగ్నికిరణంబుల ఏకార్ణవంబైనయుదకంబంతయు తనదేహబడబాగ్ని కిరణంబులబీర్చుచు ప్రసన్నుండై వారలలెమ్మని యాదరించిన వారలిట్లనిరి. దేవా పరంజ్యోతి పరబ్రహ్మవు పరవాసుదేవుండవు పరశివుండవు నీమాయ కడపలేము మావిన్నపంబవధరింపుమని హరియిట్లనియె.

నానాభీపద్మంబున నలువజన్మించినాడు నాభీపద్మనాళంబున నితండుదగిలియున్నాడు యేభంగివిడువడు మనంబునదలంపుమనిన అశిముఖియును నాయుధంబు అప్పుడు విశ్వకర్మనిర్మించి ఆయుధంబున తామెరనాళంబు దెగ్రవేశిన పద్మభవుండు వికశితవదనారవిందుండై వెలశె విష్ణు యోగనిద్రాసత్వంబునం దెలశి సుఖంబుననుండె సురాసురులు దేవమునియక్ష రక్షోరగాదులును పద్మాక్షుని పద్మగోళంబున వెలువడిరి యివ్విధంబున చరాచరంబులు కనుపట్టి తమ తమ వాక్పదంబుల జగదుత్పత్తికారణుండగు విశ్వకర్మను అనేక విధంబుల గొనియాడిరి అంతవిశ్వబ్రహ్మ బ్రహ్మకు నుపనయనంబు శేయసమకట్టి " జన్మనా జాయతేశూద్రః । కర్మణా జాయతేద్విజః । వేదాభ్యాసేన తేవిప్రః । బ్రహ్మం జానాతి బ్రాహ్మణః " అనిశృతివచనంబులు సార్థకముగాన విష్ణు తామర నాళతంతువునజంద్యంబు జేశి బ్రహ్మకు విధ్యుక్త ప్రకారంబు ధరియించెను నావిష్ణుకు తామెరదళంబుల వనమాలయు తద్బీజంబుల జపమాలికయు జేశి యొసంగెను సముద్రజలనిపాతితంబులగు వేదంబులు మగుడనుద్ధరించిబ్రహ్మకు నిచ్చెను ఆవేదంబులు విశ్వాయని స్తుతియింపుచు విశ్వకర్మ మహిమంబులు వ్యాఖ్యానంబు శేయుచు బ్రహ్మనాల్గుముఖంబుల నిలచె అంత వేదంబులు స్తుతియింపుచుండెనప్పుడా దేవతలు విశ్వబ్రహ్మనుయిట్లనిస్తుతియించిరి దేవాభువనంబులు జలమయంబై యక్కడజూచిన సముద్రంబులైయున్నవి సముద్రంబులకుసముద్రంబులు పృథివికి పృథివి ద్వీపంబులకు ద్వీపంబులునదులకునదులు గిరులకు గిరులు నగుపట్టునట్లుగా ప్రసాదింపవేయుని స్తుతియించిన సంతోషం

బున మోదస్మితుండై తనపంచవక్త్రంబులు వికశింపనయ్యుదకంబంతయు తీవ్ర కిరణంబుల యిగురంజేసి తనపాదఘట్టనల సముద్రంబులు ద్వీపంబులు గిరులు యేర్పరచి రజతగిరిశిఖరంబున ప్రమథగణంబులు గొలువ శాశ్వతైశ్వర్య ధుర్యుండగు సదాశివునిందలంచి దలంచిన నందివాహనారూఢుండును నాగ భూషణుండును చాతుర్త్రిశూలంబును లలాటనేత్రంబును భూతి భూషణుండును కపాలమాలాలంకృతుండును నగు శంభుండు సముద్రప్రాంతంబునకుం దేవతా పరివృతుండై విశ్వబ్రహ్మకు సన్నిధజేసిన నమస్కరించి నిలచి పరంజ్యోతి యగు విశ్వబ్రహ్మకిట్లను నీమహిమంబులు నాకగోచరంబులు చరాచరంబు లగు జగంబులు బుట్టింపను లయంబు శాయను నీవుకర్తవు బ్రహ్మవిష్ణు వులుసుఖంబుండురుగాని వారివారి నిజస్థానంబులకు అనుజ్ఞయివ్వు నిదేవదానవ యక్షరాక్షస గరుడగంధర్వాదులైన దైవయోనిజాతులు యథాస్థానంబులనుండ నియమించుమని విశ్వబ్రహ్మకు విశ్వనాథుండు విన్నవించిన సమ్మహేశ్వరుపచ నక్రమంబున లోకంబులు సృజియింపుచు సుఖంబుండుండని యనుజ్ఞ యిచ్చి తానుపరంజ్యోతి స్వరూపుండై చిన్మయుండై పరాత్పరుండై నిజస్థానంబున వెలుంగుచుండె. * * * *

* కందార్థము *

(౭౨) * యెరుకై నభూతపంచక * మెరుకకు చరణములు కటియు * హృదయము గళముగ * శిరమునునవ్యోమక్రమమున * ధరణి మొదల్ జేశియిట్లు * తనయాగుర్తె రుగా * గగనమువయలంచనరాదీమరుగా * యెరుగాకాకాశామెపరిపూర్ణ మనుచు కొం * దరుబల్కిరిదివినిగుఁదప్పియుండే(ప) * తనయాగుతెరుగా * గగనమువయ లం * చనరాదీమరుగా॥

* రామస్తవరాజము *

సీ॥ ఖంబ్రహ్మయనుచునాకాశాత్మయనుచును । వేదప్రమాణమౌవిమలవాక్య ।
ములవినబడుగానయలచిదాకాశంబు । నిరతిశయానందనిరుపమాన ।

Dr K Dayanandaswamy eBooks

Dr K Dayanandaswamy eBooks

నిర్మలనిర్గుణనిరవయనీరంధ్ర । నిత్యనిరాకారనిర్వికల్ప ।
నిర్విశేషానంతనిరుపద్రవప్రసిద్ధ।నిష్కర్మనిస్సంగనిర్వికార ।
గీ॥ మైవెలింగెడుబట్టబైలాత్మగాంచి । మరచియఖిలంబుమరువనిమాత్రనెరుక।
గల్గునవధూతబాహ్యనిష్కర్ష జేసి । కూహకపువిద్యశిష్యులగోరడధిపా॥

* పంచ భూత మంత్రాలు. *

అస్యశ్రీపంచభూత మహా మంత్రస్య అత్రి భరద్వాజ బ్రహ్మేంద్రేశ్వర ఋషయః త్రిష్టుభనుష్టుబ్బృహతీరుగ్యజుశ్ఛందాంసి సమీరణాగ్నిర్వారుణ పృథివ్యాకాశదేవతాః శోషణ దహన ప్లావన పిండీకరణ స్థావనాన్యహం కరిష్యే॥

పాదాదిజానుపర్యంతం పృథ్వీస్థానం చతురశ్రం పీతవర్ణం పద్మలాంఛితం బ్రహ్మాదిదైవత్యం పంచగుణం లం బీజయుక్తం ధ్యాయేత్ ॥

జాన్వాదినాభిపర్యంతం ఆపస్థానం అర్ధచంద్రాకారం శ్వేతవర్ణం పద్మలాంఛితం విష్ణుదైవత్యం చతుర్గుణం వం బీజయుక్తం ధ్యాయేత్ ॥

నాభ్యాదికంఠపర్యంతం అగ్నిస్థానం త్రికోణాకారం రక్తవర్ణం స్వస్తికలాంఛితం రుద్రదైవత్యం త్రిగుణం రం బీజయుక్తం ధ్యాయేత్ ॥

కంఠాదిభ్రూమధ్యపర్యంతం వాయుస్థానం షట్కోణాకారం కృష్ణవర్ణం బిందులాంఛితం ఈశ్వరదైవత్యం ద్విగుణం యం బీజయుక్తం ధ్యాయేత్ ॥

భ్రూమధ్యాది బ్రహ్మరంధ్రపర్యంతమాకాశస్థానం వృత్తాకారం ధూమ్రవర్ణం ధ్వజలాంఛితం సదాశివదైవత్యం ఏకగుణం హం బీజయుక్తం ధ్యాయేత్ ॥

సీ॥ ధరణితత్త్వమునందునరమృగవృక్షముల్ । సాగరంబులుగిరుల్ జననమయ్యె।
ఉదకతత్త్వమువలనవృద్ధిబొందించును । ప్రాణికోటికిచాలప్రమదమొసగు ।
అనలతత్త్వమువలనయఖిలప్రపంచంబు । తెలియనఖండమై తేజరిల్లు ।
వాయుతత్త్వమువలనవ్యాపించుజీవుండు । యానందమొనరించుయతిశయముగ ।
గీ॥ తత్త్వవిధమునర్నిర్మించితౌ జగంబు । జగములేనట్టినిర్మలస్థలమునందు ।
గగనతత్త్వంబెదాల్చితౌ కారణమున । ఈశపరమేశముక్తిపురీశయీశ॥

Dr K Dayanandaswamy eBooks

	పృథివి	ఉదకం	అగ్ని	వాయువు	ఆకాశం
ఋషులు	ఇంద్రః	బ్రంహ్మ	భరద్వాజః	అత్రి	ఈశ్వరః
ఛందస్సులు	ఋక్ఛందః	బృహతీఛందః	అనుష్టుప్ చందః	త్రిష్టుప్ చందః	యజుశ్ఛందః
కర్మములు	పిండీకరణం	ప్లావనం	దహనం	శోషణం	స్థావనం
స్థానాని	పాదాది	నాభ్యాది	హృదయాది	కంఠాది	భ్రూమధ్యం
మండలాలు	చతురస్రం	అర్ధచంద్రాకారం	త్రికోణాకారం	షట్కోణం	వృత్తాకారం
వర్ణాలు	పీతవర్ణం	శ్వేతవర్ణం	రక్తవర్ణం	కృష్ణవర్ణం	ధూమ్రవర్ణం
లాంఛనాలు	పద్మలాంఛితం	పద్మలాంఛితం	స్వస్తికలాంఛితం	బిందులాంఛితం	ధ్వజలాంఛితం
అధిదేవత	బ్రంహ్మదైవత్యం	విష్ణుదైవత్యం	రుద్రదైవత్యం	యీశ్వరదైవత్యం	సదాశివదైవత్యం
గుణాలు	పంచగుణం	చతుర్గుణం	త్రిగుణం	ద్విగుణం	ఏకగుణం
బీజాలు	లంబీజం	వంబీజం	రంబీజం	యంబీజం	హంబీజం

Dr K Dayanandaswamy eBooks

* కందార్థము *

(౪౩) * విత్తేచెట్టైపుట్టును * విత్తే విత్తనమురీతి * వెలయునుధరపై * విత్తుకుచెట్టుకువేరే * విత్తనమొకటున్నదనిన * వినగూడదోయీ * తనకుదాబుట్టును వినవోయీ * విత్తూచెట్టులరెంటి విధమీభూమెరుగాన * ట్లుత్తాబయు తెనుగాడు * సత్తూచిత్తులరెంట్ని * వినగూడదోయీ * తనకుదాబుట్టునువినవోయీ॥

* కందార్థము *

(౪౪) * చెట్టేమూలమువిత్తుకు * చెట్టుకు మూలంబువిత్తు * క్షితిపై రెండుం * పుట్టినచచ్చినరెంటిని * ఘట్టిగతానెరుగకుండు * గదరాయీనేలా * నీవీరీతిగనుగొనవేలా * పుట్టూచు గిట్టుచు పొలుపొందుతనువెరుక * లిట్టివిచిత్రాముతెన్నాడెరుగదు బయలు * గదరాయీనేలా * నీవీరీతి గనుగొనవేలా॥

గద్య

ఇతి శ్రీమద్భాగవత కృష్ణవిరచిత ద్వైతాద్వైత రహిత పరమతత్వ
శక్తిద్వయనిరాసకంబైన శుద్ధనిర్గుణతత్వ కందార్థానేక
సదృష్టాంత ప్రకాశిక యందలి అచలలక్షణంబను
తృతీయాధ్యాయము.

